ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 14, అక్టోబర్ 2023 16 పేజీలు





2వ పేజీలో...

ఈ నెల 15 నుండి శరన్నవరాత్రి....

# మహోత్సవాలు

## 28న శబరి స్మృతియాత్ర

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 15వ తేదీ నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఉత్సవ వివరాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవి శుక్రవారం దేవస్థానంలోని చిత్రకూటమండపంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. దేవస్థాన ఆవరణంలోని వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీతాయారమ్మ వారు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఒక్కొక్క రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నారని అన్నారు. 15వ తేదీ ఆదివారం శ్రీఆదిలక్ష్మి అలంకారంలో, 16న శ్రీసంతాన లక్ష్మి అలంకారంలో, 17న శ్రీగజలక్ష్మి అలంకారంలో, 18న శ్రీధనలక్ష్మి అలంకారంలో, 19న శ్రీధాన్యలక్ష్మి అలంకారంలో, 20న శ్రీవిజయలక్ష్మి అలంకారంలో, 21న శ్రీఐశ్వర్యలక్ష్మి అలంకారంలో 22న శ్రీ వీరలక్ష్మి అలంకారంలో, 23న శ్రీమహాలక్ష్మి అలంకారంలో, 24వ తేదీ విజయదశమి, మంగళవారం శ్రీనిజరూపలక్ష్మి అలంకారంలో అమ్మవారు దర్శనమివ్వనున్నారని పేర్కొన్నారు.

- డిసెంబర్ 13 నుండి శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు
- డిసెంబర్ 22న తెప్పోత్సవం
- 23న ఉత్తర ద్వార దర్శనం, రాపత్తు ఉత్సవాలు ప్రారంభం
- జనవరి 3వ తేదీ నుండి విలాసోత్సవములు
- జనవరి 8వ తేదీన విశ్వరూప సేవ
- వివరాలు వెల్లడించిన ఈవో ఎల్.రమాదేవి

నడిచొస్తున్న..

# నల్ల నోట్లు

## నోటిఫికేషన్‌కు ముందే మూటలు సిద్ధం



- ఉమ్మడి జిల్లాలో రూ. వెయ్యి కోట్ల పైగానే ఖర్చు
- రూ.2వేలకు చేరనున్న ఓటు రేటు
- జనరల్ స్థానాల్లో మరింత పెరగనున్న రేటు
- బిగ్‌షాట్స్‌కు బీఆర్ఎస్ అభ్యర్థుల ఖర్చు బాధ్యతలు
- కాంగ్రెస్‌లో ఒకే ఒక్కొక్కరిపై అధిష్టానం భారం

2వ పేజీలో...



ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

ఈ ఏడాది దసరా డబుల్ ధమాకాను తెచ్చిపెట్టింది. నెలన్నర రోజుల పాటు జిల్లాలో నిర్విరామంగా జాతర జరగబోతోంది. వినాయకచవితి ఉత్సవాల నుండే ఆరంభమైన నేతల పంపకాలు నవంబర్ చివరి వరకు పచ్చనోట్ల ప్రవాహాన్ని కొనసాగించబోతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికలు రెండు ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారడంతో ప్రలోభాలకు ఇరు పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ఈ ఎన్నికల సాక్షిగా రూ. వెయ్యి కోట్లకు పైగానే పంపకాల రూపంలో ఫలహారం కాబోతున్నాయి. రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లోనే ఓటు రేటు రూ. వెయ్యి నుండి రూ. 2 వేల వరకు పెరిగే సూచనలు కనిపిస్తుండగా జనరల్ స్థానాల్లో ఈ రేటు రెండింతలు కాబోతోంది.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలుండగా ప్రతీ నియోజకవర్గంలో రెండు లక్షల వరకూ ఓటర్లు ఉన్నారు. గతంలో ఓటుకు రూ. 5 వందల చొప్పున మాత్రమే అభ్యర్థులు గ్రామాల వారీగా ధనం కేటాయించగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో మూడింతలు పెరగబోతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని



## ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు అధికార అహంకారానికి నిదర్శనం

సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

8వ పేజీలో...



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది..

# గులాబీ పార్టీనే

మంత్రి సత్యవతిరాథోడ్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ అని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. నవంబర్ 1వ తేదీన ఇల్లందులో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ వస్తున్న

2వ పేజీలో...

- 11సార్లు అవకాశం ఇచ్చినా కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదు
- కేసీఆర్ పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు
- నవంబర్ 1న ఇల్లెందులో సీఎం సభను జయప్రదం చేద్దాం



2లో...

హాట్ టాపిక్‌గా మారుతున్న..

# 'హస్తం' వర్గపోరు

- బడా నాయకులు లేకుండానే చోటా నాయకుల సమావేశాలు
- అంతర్గత కుమ్ములాటలున్నా మేమంతా ఒక్కటేనంటూ బుకాయింపు
- వర్గపోరుపై ప్రశ్నలు అడిగితే విలేఖరులపై ఫైర్

## ఈ నెలాఖరులోగా కొత్త ఓటర్లుగా నమోదుకు అవకాశం

- జిల్లా వ్యాప్తంగా 1095 పోలింగ్ కేంద్రాలు
- 9,45,094 మంది ఓటర్లు
- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల



16వ పేజీలో...

## ఈ నెల 15 నుండి శరన్నవరాత్రి మహోత్సవాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ సందర్భంగా ఉదయం సంక్షేమ రామాయణ హవన పూర్ణాహుతి, మహాపట్టాభిషేకం, సాయంత్రం 4 గంటలకు విజయోత్సవం, శమీపూజ, ఆయుధ పూజ, "శ్రీరామలీలా మహోత్సవం" దసరా మండపం నందు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కావున భక్తులు పైన తెలిపిన అలంకారములు తమ తమ గోత్ర నామములతో జరిపించుకోవచ్చునని, శరన్నవరాత్రులలో తమ గోత్ర నామములతో నవరాత్రాలు (9 రోజులు) శ్రీమద్రామాయణ పారాయణ, దశమి రోజున పట్టాభిషేకం, సంక్షేమ రామాయణం హవనము జరిపించుకొనుటకు అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. పైన తెలిపిన అలంకారం రోజులలో ప్రతి రోజు మధ్యాహ్నం 3.30 గంటల నుండి 4.30 గంటల వరకు కుంకుమార్చన నిర్వహించబడునని కావున మహిళ భక్తులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.

**-28న శబరి స్మృతియాత్ర**

ఈ నెల 28వ తేదీన ఆశ్వీయుజ శుద్ధ పూర్ణిమ సందర్భంగా "శబరి స్మృతియాత్ర" ఉత్సవమును గతంలో మాదిరిగానే అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి వెల్లడించారు. అదే రోజున పాక్షిక గ్రహణం కారణంగా సాయంత్రం 5 గంటలకు లోపుగా సాయంకాల ఆరాధన, దర్బారు సేవ, చుట్టుసేవ, తదితర సేవా కార్యక్రమాలు ముగించుకుని ఆలయం తలుపులు మూయడం జరుగుతుందని, మరుసటి రోజైన 29వ తేదీ (ఆదివారం) తెల్లవారుజామున 4 గంటలకు ఆలయం తెరిచి సంప్రోక్షణలు చేసిన తదుపరి దర్శనములు ప్రారంభం అవుతాయని తెలియజేశారు. కావున మూలమూర్తుల అభిషేకం (అంతరాలయ అభిషేకం) జరుపబడదని పేర్కొన్నారు.

**-డిశంబర్ 13 నుండి శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవములు ప్రారంభం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో డిశంబర్ 13,2023వ తేదీ నుండి జనవరి 01.2024 వరకు శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవములు అంగరంగవైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు. అదేవిధంగా జనవరి 03,2024 నుండి జనవరి 05,2024 వరకు శ్రీస్వామి వారి విలాసోత్సవములు జరుగునని వెల్లడించారు. జనవరి 08వ తేదీన విశ్వరూప సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల నేపథ్యంలో డిశంబర్ 13వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిత్యకళ్యాణములు, డిశంబర్ 13వ తేదీ నుండి జనవరి 15,2024 వరకు సంధ్యాహారతులు నిర్వహింపబడవని తెలియజేశారు. భక్తులు గమనించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా డిశంబర్ 13న బుధవారం శ్రీస్వామి వార్ల ఉత్సవమూర్తి బేడా మండపంలో మత్స్యావతారం (పగల్‌పత్తు ప్రారంభం)లో దర్శనమిస్తారని తెలియజేశారు. అదేవిధంగా 14వ తేదీన గురువారం కూర్మావతారం, 15వ తేదీ శుక్రవారం వరహావతారం, 16వ తేదీన శనివారం నరసింహావతారం, 17వ తేదీన ఆదివారం వామనావతారం (ధనుర్మాసారంభం), 18వ తేదీన సోమవారం పరుశురామావతారం, 19వ తేదీన మంగళవారం శ్రీరామావతారం, 20వ తేదీన బుధవారం బలరామావతారం, 21వ తేదీన గురువారం శ్రీకృష్ణావతారంలో శ్రీస్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారని తెలియజేశారు. 22వ తేదీన శుక్రవారం ఉదయం 10.30 గంటలకు శ్రీతిరుమంగై ఆళ్వారుల పరమపదోత్సవం జరుగునని, సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు శ్రీస్వామి వారికి గోదావరి నదిలో తెప్పోత్సవం జరుగుతుందని దీంతో పగల్‌పత్తు సమాప్తి అవుతుందని వెల్లడించారు. శ్రీస్వామి వార్ల అవతారాల సమయంలో శ్రీమద్ రామాయణ పారాయణ సంక్షేప రామాయణ హవనం కార్యక్రమం 108 మంది పారాయణదారులతో నిర్వహించబడునని, వీరికి దేవస్థానం తరుపున వసతి, విందు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. అదేవిధంగా 23వ తేదీన శ్రీవైకుంఠ ఏకాదశి ద్వాదశి శనివారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఉత్తర ద్వార దర్శనం జరుగునని, రాత్రి 8 గంటలకు రాపత్తు ఉత్సవం ప్రారంభం అవుతుందని శ్రీరామరక్షా మండపం అయిన ఏఎస్పీ బంగ్లా వద్దకు శ్రీస్వామి వారి మూలవరులు ప్రత్యేక పల్లకీలో వెళ్ళి అక్కడ ఆశీనులై ప్రత్యేక పూజా కార్యక్రమాలు స్వీకరిస్తారని తెలియజేశారు. అదేవిధంగా 24వ తేదీన ఆదివారం హరిదాస మండపం (అంబాసత్రం)లో, 25వ తేదీన సోమవారం శ్రీగోకుల మండపం (కృష్ణాలయం)లో, 26వ తేదీన బుధవారం గోవింద మండపం (తాతగుడి)లో, 27వ తేదీన బుధవారం దమ్మక్క మండపం (పురుషోత్తపట్నం)లో, 28వ తేదీన గురువారం పునర్వసు మండపంలో రాపత్తు ఉత్సవాలు జరుగుతాయని, ఇదే రోజు శ్రీరామ పునర్వసు దీక్షా విరమణ కార్యక్రమం జరుగుతుందని, సాయంత్రం వెండి రథోత్సవం కూడా జరుగుతుందని వెల్లడించారు. అదేవిధంగా 29వ తేదీన శుక్రవారం శ్రీరామదాస మండపం (రెవెన్యూ కార్యాలయం)లో రాపత్తు ఉత్సవం జరుగుతుందని, శ్రీస్వామి వారికి పట్టాభిషేక కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని, 30వ తేదీన శనివారం విశ్రాంతి మండపం నందు రాపత్తు ఉత్సవం జరుగుతుందని, శ్రీస్వామి వారు కల్కి అవతారంలో ఇదే రోజు నిర్వహిస్తారని, సాయంత్రం దొంగల దోపోత్సవం కార్యక్రమం కూడా అంగరంగవైభవంగా జరుగునని వెల్లడించారు. 31వ తేదీన ఆదివారం శ్రీరామదూత మండపం (శ్రీ అభయాంజనేయస్వామి వారి ఆలయం)లో, జనవరి 01,2024న సోమవారం శ్రీనమ్మాళ్వారుల పరమపదోత్సవము, రాపత్తు శాత్తుమొఱై (సమాప్తి), చిత్రకూట మండపంలో (ఉభయ వేదాన్తాచార్య పీఠం, శ్రీజీయర్ మఠం వారి సేవ) జరుగుతుందని, జనవరి 02,2024న మంగళవారం రాత్రి ఇరామానుశనూత్తందాది ఉత్సవము నృసింహదాస మండపం (పంచాయతీ కార్యాలయం)లో జరుగుతుందని, దీంతో అధ్యయనోత్సవాలు సమాప్తి అవుతాయని తెలియజేశారు.

**-జనవరి 3వ తేదీ నుండి విలాసోత్సవములు**

జనవరి 03,2024వ తేదీ నుండి జనవరి 05,2024వ తేదీ వరకు విలాసోత్సవములు అత్యంత వైభవోపేతంగా జరుగుతాయని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి వెల్లడించారు. జనవరి 3వ తేదీన బుధవారం దసరా మండపం నందు, 04వ తేదీన గురువారం వనవిహార మండపం (శ్రీగోకులారామమ్), 05వ తేదీన శుక్రవారం వశిష్ఠ మండపం (దేవస్థాన సిబ్బంది సేవ)తో విలాసోత్సవాలు సమాప్తి అవుతాయని తెలియజేశారు. జనవరి 12వ తేదీన కూడారై పాశురోత్సవము, 14వ తేదీన భోగి పండుగ సందర్భంగా శ్రీగోదా కళ్యాణం కారణంగా శ్రీ సీతారామ కళ్యాణం జరగదని వివరించారు. 15వ తేదీన మకర సంక్రాంతి సందర్భంగా రాత్రి రథోత్సవం, ప్రణయ కలహోత్సవం కార్యక్రమం వైభవోపేతంగా జరుగుతుందని వెల్లడించారు. శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల దృష్ట్యా డిశంబర్ 17వ తేదీ నుండి జనవరి 14,2024వ తేదీ వరకు ధనుర్మాసోత్సవములు జరగవని, డిశంబర్ 17వ తేదీన ధనుసంక్రమణం కారణంగా శ్రీస్వామి వారి అంతరాలయంలో తెల్లవారు జామున 3 గంటలకు సుప్రభాతం, 4 గంటలకు నుండి 5 గంటల వరకు ఆరాధన, 5 గంటల నుండి మూలమూర్తులకు అభిషేకం, ఉదయం 6 గంటల ఉనుండి తిరుప్పావై సేవాకాలం, శాత్తుమొఱై నిర్వహించబడునని వెల్లడించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో సహాయ కార్యనిర్వహణాధికారులు ఏ.శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్, దేవస్థాన ఆస్థాన వేద పండితులు స్థలశాయి, పొడిచేటి సీతారామానుజాచార్యులు (రామం) పాల్గొన్నారు.

## నడిచొస్తున్న నల్ల నోట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

పది నియోజకవర్గాల్లో ఇరు పార్టీ అభ్యర్థుల నడుమ తీవ్ర పోటీ ఉండనుండటంతో ప్రలోభాలు కూడా అదే స్థాయిలో పెరగనున్నాయి. రిజర్వ్‌డ్ స్థానాల్లో ఓటుకు రూ. 2 వేల వరకు అభ్యర్థులు మానసికంగా సిద్ధమవుతున్న నేపథ్యంలో ఒక్కో అభ్యర్థి ఖర్చు రూ.20 కోట్ల నుండి రూ.50 కోట్ల వరకూ కూడా చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక జిల్లాలో మూడు జనరల్ స్థానాలు ఉండగా రెండింతల ఖర్చుకు కూడా అభ్యర్థులు సంసిద్ధమవుతున్నారు.

ప్రధానంగా పాలేరులో నోట్ల వరద ప్రవహించనుండగా ఆతర్వాత స్థానాల్లో ఖమ్మం, కొత్తగూడెం నియోజకవర్గాలు నిలవబోతున్నాయి. మొత్తంగా చూస్తే రిజర్వ్‌డ్ స్థానాల్లో ఒక్కో నియోజకవర్గానికి రెండు పార్టీల అభ్యర్థుల ఖర్చు రూ. 50 కోట్లకు చేరనుండగా, జనరల్ స్థానాల్లో అంతకు రెండింతలు ఖర్చు కానుంది. పది నియోజకవర్గాల ఖర్చు మొత్తం రూ. వెయ్యి కోట్లు దాటే అవకాశం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఒక్కో అభ్యర్థికి రూ. 40 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టుకోవడానికి ఎలక్షన్ కమీషన్ అనుమతించిన నేపథ్యంలో లెక్కలకు దొరకని రీతిలో పార్టీలు నల్లధనాన్నే వెదజల్లబోతున్నాయి.

అదలా ఉండగా అధికార పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో నలుగురు అభ్యర్థులు తమ ఖర్చును తామే భరించబోతుండగా మిగిలిన నియోజకవర్గాల్లో అభ్యర్థులకు ఆర్థిక చేయూతనందించేలా ఇప్పటికే కొందరికి బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. కాగా కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఈ భారాన్నంతా ఒకే ఒక నేత భరించబోతున్నట్లు తెలుస్తోంది. ఏడు నియోజకవర్గాల్లో ఖర్చుకు వెరవకుండా ఆర్థిక వనరులు లేక, మరోవైపు ఒకరి వద్ద చేయి చాచే మనస్తత్వం లేని మరో కీలకనేత మాత్రం ఖర్చు పరంగా మదనపడుతున్నట్లు తెలుస్తోంది.

## రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది గులాబీ పార్టీనే

**(మొదటి పేజీ తరువాయి..)**

నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటైన సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పార్టీలో అసంతృప్తులు ఉండటం సహజమని అంతర్గతంగా వాటిని ఇప్పటికే పరిష్కరించుకున్నామని అందరూ కలసికట్టుగా భారాస గెలుపునకు కృషి చేస్తారని అన్నారు. సీఎం కేసీఆర్ సభను ప్రజలందరూ జయప్రదం చేయాలని అభివృద్ధి ప్రధాతకు అందరూ చేయూతనందించాలని అన్నారు. 11 సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఒనగూర్చిందేమీ లేదని పేర్కొన్నారు. రూ.400 పింఛన్ ఇవ్వడానికే చేతులు రాని కాంగ్రెస్‌కు రూ.4వేల పింఛన్ ఇస్తానని మోస పూరిత వాగ్దానాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి గడపకు అందాయని నాయకులు, కార్యకర్తలు ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. పోడు భూముల సమస్యను పరిష్కరిస్తూ జిల్లాలో అత్యధికంగా పోడు పట్టాలను అందించామన్నారు. ఇల్లందు ఏజెన్సీ ప్రాంతంలో ఎకరం భూమికూడా బీడు ఉండకుండా రెండు పంటలు పండించుకునేలా కేసీఆర్ ప్రభుత్వం చేసిన కృషిని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇక రాష్ట్రంలో భాజపా పార్టీ అభివృద్ధిని అడ్డుకోవడంలో ముందుందని బయ్యారం ఉక్కు పరిశ్రమను సైతం అడ్డుకుని ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేసిందన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలైన ఎస్సీలకు దళితబంధును, బీసీలకు బీసీ బందును అందించడం ద్వారా వారు ఆర్థికంగా మెరుగుపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో మరింత అభివృద్ధి సాధించాలంటే వచ్చే ఎన్నికల్లో భారసను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లెందులో హరిప్రియ గెలుపు ఖాయమని మెజార్టీకోసం గ్రామ స్థాయినుంచి ప్రతి కార్యకర్త, నాయకులు కృషిలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ మూడో సారి అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. నవంబర్ 1వ తేదీన ఇల్లెందులో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియహరిసింగ్ నాయక్, పార్లమెంట్ సభ్యులు కవిత, జడ్పీఛైర్మన్ ఆంగోత్ బిందు, గ్రంథాలయ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, బయ్యారం పీఏసీఎస్ ఛైర్మన్ మూలమధుకర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హాట్ టాపిక్‌గా మారుతున్న 'హస్తం' వర్గపోరు

**కొత్తగూడెం, అక్టోబర్ 13 – ప్రభాతవార్త:**

" కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు కొనసాగుతూనే ఉందని చెప్పడానికి జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో జరిగిన మీడియా సమావేశంలో జరిగిన సంఘటనే నిదర్శనం" అని చెప్పక తప్పడం లేదు... ఎందుకంటే నాలుగు టీములుగా ఉన్న నాయకులంతా ఏకమై మేమంతా కలిసి కట్టుగా పని చేస్తా ం... అధిష్టానం ఎవరికి సీటు ఇచ్చినా గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తా మంటూ చెప్పేందుకు శుక్రవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు... అయితే వేదికపై కూర్చున్న వారందరూ మనస్సులో కోపోద్రి క్తులైనా కానీ పైకి మాత్రం అందరూ నవ్వుతూ మేమంతా ఒక్కటే అంటూ చెప్పారు. కొత్తగూడెంలో అసలు వర్గపోరు లేదని చెప్తుండగానే మీడియా విలేఖరి ప్రశలు అడిగారు.. కాంగ్రెస్‌లో వర్గపోరు ఉంది.. లేదని మీరెలా చెప్తున్నారానని అడిగిన ప్రశ్నకు ఓ నాయకుడు ఫైర్ అయ్యాడు. " కాంగ్రెస్ పార్టీ అంటే ఇష్టం లేదా... ఎందుకు ప్రశ్నిస్తారు.. మీరు అడిగింది కాదు... మేం చెప్పిందే రాసుకోండి... మీరు మమ్మల్ని ప్రశ్నించడం ఏంటి.." అంటూ సమాధానం



ఇవ్వడంతో సదరు విలేఖరులందరూ ఆ నాయకుడి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు బడా నాయకులు ఎవరు లేకుండానే చోటా, గల్లీనాయకుల ంతా కలిసి ప్రెస్‌మీట్ పెట్టి తమను ఆహ్వానిస్తేనే తాము వెళ్లా మని... వెళ్లిన తర్వాత తమను అవమానించేలా మాట్లాడటం ఏంటని విలేఖ రులు ప్రశ్నిస్తు న్నారు. అయితే వెంటనే పక్కనే ఉన్న నాయకులందరూ సదరు నాయకుడి తీరును అడ్డుకొని విలేఖరులను బుజ్జగించారు. నిన్న పాల్వంచలో జరిగిన సమావేశంలో నాలుగు వర్గాల కార్యకర్తల నడుమ జరిగిన గొడవ... తాజాగా కొత్తగూడెంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో విలేఖరులతో గొడవ.. అంటే తమ మన స్సులో ఉన్న ఆందోళనను ఎలా వెళ్లగక్కాలో తెలియక ఇలా ఎవరు కనిపిస్తే వారిపై తమ కోపాన్ని ప్రదర్శిస్తున్నారేమో అని పలువురు చెప్పుకుంటున్నారు.



# కెసిఆర్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం

### బూత్ కమిటీ సభ్యులతో మదన్‌లాల్

వైరా రూరల్, ,(ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కెసిఆర్ మూడోసారి అధికారంలో రావడం ఖాయమని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ అన్నారు. వైరాలో పరుచూరి గార్డెన్‌లో శుక్రవారం వైరా మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి అధ్యక్షతన జరిగిన వైరా మండల, మున్సిపాలిటీ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో మీకు సేవ చేసే భాగ్యం నాకు కల్పించండి అని, ప్రతి ఒక్క కార్యకర్తను కడుపులో పెట్టి చూసుకుంటూ ఎప్పుడూ అండగా ఉంటానని అందరం కలిసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధిలో



భాగస్వాములు కావాలని అన్నారు. గ్యారంటీ వాపే వారు చెప్పే మాటలు ప్రజలు నమ్మరని, ఆలరెడీ కాంగ్రెస్ పార్టీకి వారంటీ అయిపోయిందని తెలిపారు. 60 రోజులు ప్రతిఒకనకరూ కష్టపడి పనిచేస్తే బిఆర్ఎస్ విజయం వైరా నియోజకవర్గం ఎవరు ఆపలేరని, ప్రతి కార్యకర్త గ్రామగ్రామాన తిరుగుతూ ప్రతి ఇంటికి వెళ్లి కెసిఆర్ సంక్షేమం గురించి వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించే విధంగా ప్రచారం నిర్వహించాలని, ప్రతిఒక్కరూ గ్రామగ్రామాన ప్రచారంలో



ముందుకు పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, మార్కెట్ చైర్మన్ వనువులేటి మోహన్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, కౌన్సిలర్లు చల్లగుండ్ల నాగేశ్వరరావు, దారెల్లి కోటయ్య,మేదరమెట్ల రాము, చల్లా సతీష్, దొంతెబోయిన ఓపి తదితరులు పాల్గొన్నారు.

## చేపలు పడుతూ కరెంట్ షాక్ గురై యువకుడి మృతి

కామేపల్లి, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):
చేపలు పడుతూ ప్రమాదవశత్తూ కరెంట్ షాక్ గురై యువకుడి మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం జగన్నాథతండా పంచాయితీ పరిధిలోని నిమ్మవాగులో శుక్రవారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.గుగులోతు అనిల్‌కుమార్ (31) రఘునాథపాలెం మండలం పుటానితండా గ్రామ వాసి.అతను బాసితనగర్ గ్రామానికి చెందిన రైతుల భూములను కౌలుకు తీసుకొని నిమ్మవాగు సమీపంలో మిర్చి తోట సాగు చేస్తున్నారు.పొలం సమీపంలో ఉన్న మరొకరితో కలిసి నిమ్మవాగులో విద్యుత్‌తో చేపల వేట కొరకు వాగులో దిగారు.నీటిలో దిగగానే విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.సంఘటన సమాచారాను పోలీసులకు అందజేశారు.మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో పోలీసులు మృతదేహాన్ని



పంచనామా నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.సంఘటన వివరాలు పేర్కొంటూ కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసును విచారిస్తున్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన మూడు కృష్ణప్రసాద్‌నాయక్

కామేపల్లి, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును కామేపల్లి మండలం కొమ్మినేపల్లి మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్‌నాయక్ మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ....రాష్ట్రంలో మరల రానున్నది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా కృషి చేయాలని కోరారు.రెవిన్యూ శాఖలో ఉద్యోగానికి స్వస్తి పలికి ప్రజాసేవ నిమిత్తం సుదీర్ఘకాలంగా పార్టీలో నిబద్ధతతో పనిచేస్తూ ముందుకు సాగుతున్న కృష్ణప్రసాద్ నాయక్‌ను అభినందించారు.పార్టీలో సరైన సమయంలో సరైన విధంగా తగిన ప్రాధాన్యాతను కల్పిస్తామని, కచ్చితంగా మీ సేవలను వినియోగించుకుంటామని కృష్ణప్రసాద్ నాయక్‌తో మంత్రి కేటీఆర్ అన్నారు.కాగా ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయడం జరుగుతుందని కృష్ణప్రసాద్ నాయక్ మంత్రి కెటిఆర్‌కు తెలియజేశారు.

## జిల్లా నూతన కలెక్టర్‌గా జండగే హనుమంతు కొండిబా

భువనగిరి (ప్రభాతవార్త):
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా జెండగే హనుమంతు కొండిబా శుక్రవారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న నూతన జిల్లా పాలనాధికారికి అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన ఛాంబర్‌కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, అడిషనల్ డిసిపి రవికుమార్, ఏసీపీలు వెంకటరెడ్డి, శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు కలెక్టర్‌కు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.

## భువనగిరి అసెంబ్లీ బరిలో టీడీపీ

భువనగిరి (ప్రభాతవార్త):
భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం కోఆర్డినేటర్ మన్నె సంజీవరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారి హాజరయ్యారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిటీ కన్వీనర్‌గా కుందారపు కృష్ణమాచారి కో కన్వీనర్లుగా మన్నె సంజీవరావు, శ్రీనివాస్ గుప్త అన్ని మండలాల ముఖ్య నాయకులతో కలిసి 36 మందితో కమిటీని ఎన్నుకున్నారు. జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భోనగిరి నుండి టిడిపి అభ్యర్థిని బరిలోకి దించాలని సమోసా నిర్ణయించింది.

## ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

తుర్కపల్లి (ప్రభాతవార్త):
ఆలేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్, బీజేపి పార్టీకి షాక్ మీద షాక్ తగులుతుంది. నియోజకవర్గ స్థాయిలో అన్ని మండలాల అన్ని గ్రామాల నుండి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. తుర్కపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ తనుకోజు అశోక్, గ్రామ యూత్ నాయకులు ఉదయ్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు కొడపాక రాముడు, వేముల దశరథ, మాజీ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి నరేష్, దత్తాయపల్లి గ్రామం నుండి బీజేపీ యూత్ అధ్యక్షులు అరే శేఖర్ ముదిరాజ్ విరితో పాటు 150మందిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి తదినంతరం బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుందని, ఆలేరు నియోజక వర్గంలో భారీ మెజారిటీతో గెలవబోతున్నమని, టిఆర్ఎస్ పార్టీ వాళ్ళు ఎన్ని ప్రలోబాలు పెట్టినా జనం వారిని నమ్మె పరిస్థితిలో లేరని గడిచిన 10సంవత్సరాల కాలంలో దొంగ హామీలతో కాలం వెలదీసారని, రాష్ట్ర ప్రజలకు అన్నీ సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అవుతుందని, పార్టీ కష్టకాలంలో ఉన్న ప్రతి ఒక కార్యకర్తలను సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు గూడపాటి మధుసూదన్ రెడ్డి, ధనావత్ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ, కోమరి శెట్టి నరసింహులు, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రాగుల శ్రీను, దేవురుప్పల మల్లేష్, జిల్లా ఓబిసి కోఆర్డినేటర్ దేవురుప్పుల ఐలయ్య పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కన్నబిడ్డ చనిపోయినా నీ మనసు కరగదా

### కన్నతల్లి కోసం విలవిలలాడిన పసి హృదయం

### పల్లిపాడు రోడ్డులో వదిలివెళ్లిన గుర్తుతెలియని శిశువు మృతి



కొణిజర్ల,అక్టోబర్13,(ప్రభాతవార్త):
మండల పరిధిలో పల్లిపాడు రోడ్డులో గత మంగళవారం రోజున ఎవరో గుర్తుతెలియని వారు అప్పుడే పుట్టిన పంటి బిడ్డను వదిలి వెళ్లిన ఘటన విధితమే. సంఘటన జరిగిన వెంటనే పోతక్ వారు ఐసిడిఎస్ వారి సహకారంతో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో చేర్పి చికిత్స అందించారు. అయినా వైద్యం పొందుతూ శుక్రవారం పసి బాలుని ఆరోగ్యం విషమించి చనిపోయాడని వైద్యులు తెలిపారని స్థానిక ఎస్సై శంకర్‌రావు ఓ ప్రకటనలో తెలిపి సంబంధించిన చిన్నారి బాబు వివరాలు ఎవరికైనా తెలిస్తే కొణిజర్ల పోలీస్ వారిని సంప్రదించాలని తెలిపి మృతి చెందిన పసిబాబుని ప్రభుత్వ మార్చురీలో భద్రపరిచారని తెలిపారు.

**తల్లికోసం పసి హృదయం విలవిల**

సంబంధించిన ఘటనను పలువురు హాస్పిటల్‌లో చనిపోయిన పంటి బాబుని చూసి కన్నీళ్ళు పెట్టి ఆ పసి హృదయం తన తల్లి కోసం ఎంత విలవిలలాడిందని, ఇప్పటికైనా ఆ తల్లి మనసు కరిగి నీవు కన్న చనిపోయిన ఆ పసికందును అక్కున చేర్చుకుంటే ఆ పసి బాలుని ఆత్మశాంతి కలుగుతుందని కోరారు.

## 10లీటర్‌ల నాటు సారా పట్టివేత




అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):
అక్రమంగా తరలిస్తున్న 10లీటర్‌ల నాటుసారాను పోలీస్‌లు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీస్‌లు మండల పరిధిలోని కొత్తూరు చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా గుమ్మడవల్లికి చెందిన ఎనుముల వెంకటరావు, ఒంటిపల్లి అలివేలు అనే ఇద్దరు పోలీస్‌లను చూసి పారిపోతుండగా వారిద్దరిని పట్టుకొని తనిఖీ చేయగా రెండు క్యాన్‌లలో 10లీటర్‌ల నాటు సారాన్ని గుర్తించారు. ఈ నాటుసారా వేలేరుపాడు మండలం మాదారం వరినేనులో తయారు చేసి గుమ్మడవల్లి గ్రామస్థులకు అమ్మడానికి తీసుకువస్తున్నారు. పోలీస్‌లు సారాను సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

## 34 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):



అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పోలీస్‌లు దాడి చేసి పట్టు కోవడం జరిగింది. మండల పరిధిలోని పాపిడిగూడెం రోడ్‌లో పోలీస్‌లు వాహన తనిఖీలు చేస్తుండగా పిఠాపురంకు చెందిన ఆకుల రవి, అమ్మురాధి శివ చక్రబాబు, సత్తుపల్లి మండలం గంగారంకు చెందిన మొగిలిచర్ల సతీష్ అనే ముగ్గురు వ్యక్తులు కలిసి వాహనంలో బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నారు. వీరు గంగారం పరిసర ప్రాంతాల్లో తక్కువ ధరకు సుమారు 34క్వింటాల రేషన్ బియ్యంను కొనుగోలు చేసి వాటిని పిఠాపురంకు తరలించి అక్కడ ఎక్కువ ధరకు అమ్మేందుకు తరలిస్తున్నారు. కాగా వాహనాన్ని సీజ్ చేసి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీస్‌లు తెలిపారు.




## కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## గ్రంధాలయానికి పుస్తకాల వితరణ

చర్ల ప్రభాతవార్త:

చర్ల గ్రంధాలయం శాఖకు చర్లలో ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైర్డ్ అయ్యి ప్రస్తుతం భద్రాచలంలోని నివాసం ఉంటున్న టీవీ చలం గ్రంధాలయానికి కొన్ని పుస్తకాలను వితరణగా అందజేశారు. ఘంటసాల జీవిత చరిత్ర, రచయితల పుస్తకాలు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. చర్ల గ్రంధాలయం ఎంతో ప్రాచీనమైనదని, ఇక్కడ గతంలో అనేక పుస్తకాలు ఉండేవని అన్నారు. దాతలు సహకరించి గ్రంధాలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ వంశీకృష్ణ , ఉపాధ్యాయులు అంకాల శ్రీనివాస్, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్‌లో అబ్బురపరిచిన బతుకమ్మ సంబరాలు

సారపాక, ప్రభాతవార్త :

స్థానిక సారపాకలో గల బ్రిలియంట్ విద్యాసంస్థల నందు బొడ్డెమ్మ పండుగకు చివరి రోజు మరియు బతుకమ్మ పండుగకు స్వాగతం పలుకుతూ..నిర్వహించిన సంబరాలు ముందుగా పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి దేవి అమ్మవారి సమక్షంలో సాంప్రదాయ బద్ధంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలైన స్వర్ణకుమారి అమ్మవారికి పూలమాల వేసి గౌరీదేవి పూజ నిర్వహించారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థలలోని విద్యార్థులు ఉదయగిరి, ఆరావలి, నీలగిరి టీమ్స్ యొక్క విద్యార్థులు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను తయారుచేసి సాంప్రదాయ దుస్తులతో విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలు నృత్యాలు చేస్తూ బతుకమ్మ సంబరాలను ఎంతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థలు చైర్మన్ బిఎస్ఆర్ మాట్లాడుతూ..యావత్ ప్రపంచ ఆడ పడచులు బతుకమ్మ పండుగను ఎంతో విశిష్టమైనదిగా భావిస్తారు. తెలంగాణ ఆడపడుచులకు ఇది ఒక పెద్ద పండుగగా జరుపుకోవడం మన ఆనవాయితీగా వస్తుంది. తొమ్మిది రోజులు వరుసగా మన ప్రకృతి నుంచి ఎన్నో రకాల పూలు తీసుకొచ్చి ఒక్కొక్క రోజున ఒక ప్రత్యేకమైన దేవతా మూర్తి అలంకరణ పేరుతో తొమ్మిది రోజులు పాటు ఈ పండుగను జరుపుకుంటూ ఉంటారు. తొమ్మిది రోజుల పాటు ఈ పండుగను జరుపుకుంటారు. తొమ్మిది రోజుల తర్వాత తెలంగాణలోని బావులు, చెరువులు పూలతో నిండి కాలుష్య నిర్మూలన జరుగుతోంది కనుక మన సంస్కృతి సంప్రదాయాలను మరచిపోకుండా పండుగలను ఇలానే జరుపుకోవాలని విద్యా సంస్థల చైర్మన్ బిఎస్ఆర్, హెడ్ మిస్సేస్ స్వర్ణ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమ్ముకుంటున్న బీఆర్ఎస్‌ను ఓడించండి

-సీపీఎం రాష్ట్ర నాయకులు

పోతినేని సుదర్శన్

చర్ల ప్రభాతవార్త:

పేదలకు హక్కుగా రావలసిన సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమ్ముకుంటున్నదని, ప్రజల అభివృద్ధిని విస్మరించిన బీఆర్ఎస్‌ను ఓడించాలని నియోజకవర్గ ప్రజలకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ విజ్ఞప్తి చేశారు. చర్ల లక్ష్మి కాలనీలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 10 సంవత్సరాల పాలనలో భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని పేర్కొన్నారు. రామాలయం అభివృద్ధికి 100 కోట్లు గోదావరి వరద ముంపు గ్రామాల ప్రజలకు



పునరావాసానికి ఇండ్ల నిర్మాణానికి రూ.1000 కోట్లు నిధులు ఇస్తామని స్వయానా ముఖ్యమంత్రి ప్రకటించి ఇప్పటికి రూ.1 కూడా విడుదల చేయలేదని విమర్శించారు. సీపీఎం ఇతర ప్రజాప్రతినిధులు గెలిచిన ప్రతిసారి అవినీతి అక్రమాలు పెరిగాయి తప్ప ప్రజల అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం పోరాడుతున్న సీపీఎం పార్టీని గెలిపించాలని కోరారు. సీపీఎం మండల కమిటీ సభ్యురాలు పొడుపుగంటి సమ్మక్క అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, మండల కార్యదర్శి కారం నరేష్, మండల కమిటీ సభ్యులు మచ్చా రామారావు, పామరు బాలాజీ, తాటి నాగమణి, దొడ్డి హరి నాగ వర్మ, కొమరం కాంతారావు, సిపిఎం సోషల్ మీడియా నాయకులు నరేందర్, సీపీఎం నాయకులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ పాలనలోనే నిరంతర అభివృద్ధి

-ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు

-పినపాక బీఆర్ఎస్‌లో చేరికల జోరు

-కాంగ్రెస్ పార్టీ నుండి 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీలోకి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు సమక్షంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీకు చెందిన 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. వీరికి రేగా కాంతారావు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ .. సీఎం కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నట్లు ఆయన తెలిపారు. పినపాక నియోజకవర్గంలో ఇప్పటికే ఎంతో అభివృద్ధి జరిగిందని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన తెలిపారు. భవిష్యత్తు తరాల గురించి ఆలోచించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరాయని, పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారికి భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్ళి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని ఈ తొమ్మిదిన్నర బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి మూడవ సారి అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషి చేయాలని అన్నారు. మూడవ సారి పినపాక నియోజకవర్గం అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, ప్రజలు దీవించాలని కోరారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్ళాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో కొందరు స్వార్థ రాజకీయం కోసం ఓట్ల అడగడానికి వస్తారని, వారిని నమ్మితే నట్టేట ముంచుతారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## డిగ్రీ కళాశాల అధ్యాపకులకు డాక్టరేట్

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



స్థానిక ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల భద్రాచలం నందు పనిచేస్తున్న తెలుగు విభాగం అధ్యాపకులు నండూరి రాంబాబుకి డాక్టర్ గజ్జా యోహాను బాబు పర్యవేక్షణలో సంఘసంస్కరణలు–గురజాడ ప్రభావం అన్న అంశంపై పరిశోధన చేసినందుకు సన్‌రైజ్ యూనివర్సిటీ రాజస్థాన్ నుండి పిహెచ్‌డీ డాక్టరేట్ ప్రధానం చేశారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు తలారి వెంకటేశ్వరరావుకి కూడా ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ డాక్టరేట్ ప్రధానం చేసింది. వీరివురిని ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ భద్రయ్య, కామర్స్ అధ్యాపకులు నరేందర్‌రెడ్డి, తెలుగు విభాగం జాయ్ కిరణ్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## దళితబంధు లబ్ధిదారులను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకులు

-బీఆర్ఎస్ నాయకులకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

-టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని శాసనసభ్యుడు పొదెం వీరయ్య నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ .. ఎలక్షన్ కోడ్ వస్తుందని ముందే చెప్పిన మేధావి కేటీఆర్, ఎలక్షన్ కోడ్ కన్నా ముందే పథకాలను ఎందుకు అమలు చేయలేదని, దళితులను మోసం చేసి ఓట్లు దండుకోవడం కోసం దొంగలిస్టులు ఇచ్చి బీఆర్ఎస్ నాయకులను జనల్లోకి పంపారని ఆరోపించారు. పార్టీ కండువా కప్పుకుని జెండా పట్టుకున్న వారికే పథకాలు అని ఎమ్మెల్సీ తాత మధు అన్న మాటలు వైరల్ అయ్యాయని, ఆ వీడియో ఇప్పటిది కాదని ఇచ్చిన వివరణ విడ్డూరంగా ఉందని, ఈ విషయంపై పార్టీ పెద్దలతో మాట్లాడి చర్చించి ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి భద్రాచలం ప్రాంతానికి ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేస్తూనే ఉందని, ఆ అన్యాయాన్ని ఎదిరిస్తూనే శాసనసభ్యులు పొదెం వీరయ్య అనేక మార్లు శాసనసభ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీశారని అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య 25వేల మెజార్టీతో గెలవడం ఖాయమని, రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లతో అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా ఉన్న పొదెం వీరయ్యకు మంత్రి అవకాశం కల్పించి భద్రాచలంలో ప్రతి సమస్యను అభివృద్ధి బాటలో నడిపించడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన మాట్లాడారు. ఈ పత్రికా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, బంధం శ్రీనివాస్‌గౌడ్, ఎన్ఎస్‌యూ నియోజకవర్గం అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రసమళ్ళ రాము, ధారా తరుణ్‌మిత్ర, శీలం రామ్మోహన్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, తుమ్మల రాణి, కుమారి, వసీమ, హసీనా, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో క్రమశిక్షణ వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవచ్చు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

క్రీడలతో క్రమశిక్షణతో పాటు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవచ్చు అని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని బట్టిగూడెం గుత్తికోయ యువతకు శుక్రవారం ఆయన వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చెడు వ్యసనాలకు లోనవ్వకుండా క్రీడలతో దేహ దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని వారికి సూచించారు.

# ఆశావహుల్లో టెన్షన్!

**-అభ్యర్థులను ఖరారు చేయని కాంగ్రెస్, బీజేపీ**
**-త్వరగా ప్రకటించాలని కేడర్ డిమాండ్**
**-ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో ఆందోళన**
**-ప్రచార వ్యూహంలో నిమగ్నమైన బీఆర్ఎస్ అభ్యర్థులు**

*గుండాల ప్రభాతవార్త:*
ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో టికెట్ ఆశావహుల్లో టెన్షన్ మొదలైంది. బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించగా ప్రచార వ్యూహాలు రచిస్తున్నారు. ఇప్పటికే హడావుడిగా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ పనులన్నీ పూర్తి కావాలంటే ఓట్లు తమకే వేయాలని ప్రచారం చేసేందుకకు సమాయత్తం అవుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ తమ అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆయా పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా అభ్యర్థుల లిస్ట్ విడుదల జాప్యంపై అయోమయానికి గురవుతున్నారు. అభ్యర్థులను త్వరగా ప్రకటిస్తే ప్రచారంలో దూసుకుపోవచ్చని భావిస్తున్నారు. ఎన్నికల కోడ్ కూయడంతో రాజకీయ నాయకుల జోక్యానికి ఇక సెలవు పడింది. ఇదిలా ఉంటే ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రస్తుత పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు జోరుగా ప్రచారం జరుగుతున్న అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో కార్యకర్తల్లో తీవ్ర గందరగోళం తలెత్తుతుంది. ఒకవైపు అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను సుమారుగా నెల రోజుల క్రితమే ప్రకటించడంతో బరిలో ఉండాల్సిన అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకుని ప్రజల్లో మమేకమై గ్రామాల్లో తిరుగుతున్నారు. అదే విపక్ష పార్టీల చెందిన అభ్యర్థులను నేటికీ ఖరారు చేయకపోవడంతో ఆయా పార్టీల కార్యకర్తలు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. బీజేపీ పార్టీ నుండి కాసం వెంకటేశ్వర్లు, సుధగాని హరిశంకర్ గౌడ్, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్‌లు పోటీ పడుతున్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్యనే కొనసాగే వాతావరణం ప్రస్తుతం కనిపిస్తుంది. ప్రత్యర్థుల ఎత్తులకు పైఎత్తులు వేస్తున్న బీఆర్ఎస్ చేరికలపై దృష్టి సారించి కార్యకర్తల్లో నయా జోష్ నింపే దాంట్లో ఆ పార్టీ నేతుల నిమగ్నమైయ్యారు. గత ఆరు నెలలుగా ఆలేరు నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నేతలతో పాటు క్రియాశీల పాత్ర పోషించే కార్యకర్తలను, నేతలను బీఆర్ఎస్ పార్టీలో చేర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రధానంగా నియోజకర్గం పరిధిలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేస్తూ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచుకుంటున్నారు.

## బీజేపీ విజయం తథ్యం

**-బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు**

*వలిగొండ, ప్రభాతవార్త ::*
అభివృద్ధి పేరుతో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అవినీతిలో, అప్పుల్లో నెంబర్ వన్ గా చేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు, జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు ముఖ్య అతిధిగా హాజరై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి ముసుగులో రాష్ట్ర సంపదను కల్వకుంట్ల కుటుంబ సభ్యులకు ధారాదత్తం చేశారని ధ్వజమెత్తారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివసాయి ఫంక్షన్ హాల్‌లో, బీజేపి మండల అధ్యక్షుడు నాగెల్లి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ మండలస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదేళ్లలో సీఎం కేసిఆర్ అసమర్థత, అవినీతి పాలన పట్ల ప్రజలు విసుగు చెందారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నీళ్ల పేరుతో నిధులను వెనకేసుకున్న కేసీఆర్, ఉద్యోగాల భర్తీ చేయకుండా తన కుటుంబ సభ్యులకు మాత్రం రాజకీయ ఉద్యోగాలు ఇప్పించుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందన్నారు. భువనగిరిలో కాషాయ జెండా ఎగరడానికి ప్రతి ఒక్కరు కంకల బద్దులై పనిచేయాలని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ క్యాడర్ గ్రౌండ్ లెవల్‌లో గట్టిగా పనిచేయాలని దిశానిర్ధేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉంది అని అన్నారు. బీజేపి జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ..భువనగిరి నియోజకవర్గంలో బిజెపి గెలవడానికి ప్రతి ఒక్క కార్యకర్త ఇంటి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం పతకాలు వివరించాలని అన్నారు. ప్రతి ఇంటిలో కేంద్రం నుండి అందే పతకాల్లో ఎదో ఒకటి పథకం అందుతుంది అని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు కేంద్రం నుండి అందుతున్నాయని అన్నారు. ఆయుష్మాన్ భారత్, విశ్వకర్మ యోజన్, వుజ్వల పతకాలు ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, సిఎన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్ర శేఖర్, పార్టమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య, అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, ఎల్‌బి నగర్ ప్రభారి అసిరెడ్డి, రాజ శేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ షీలోజు శ్రీరాములు, భచ్చు శ్రీనివాస్, కనతల అశోక్‌రెడ్డి, బందరపు రాములు, స్థానిక ఉప సర్పంచ్ మైసోల్లు మత్స్యగిరి, మండల ప్రధాన కార్యదర్శులు మారోజు అనిల్ కుమార్, రెగూరి అమరేందర్, బుంగమట్ల మహేష్ పాల్గొన్నారు.

**నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని**

# కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**-అదనపు కలెక్టర్ భాస్కరరావు**

*భువనగిరి ప్రభాతవార్త:*
కొనుగోలు కేంద్రాలకు నాణ్యతా ప్రమాణాలతో తీసుకువచ్చేలా క్షేత్రస్థాయిలో రైతులను అవగాహన పరచాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ఖరీఫ్ 2023 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై వ్యవసాయ అధికారులు, ప్యాక్స్ సెంటర్ల కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యం తీసుకువచ్చేలా అవగాహన పరచాలని, ప్రతిరోజు వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని పరిశీలించి నాణ్యతా ప్రమాణాల సర్టిఫికెట్లు నిర్వహకులకు ఇవ్వాలని ఆదేశించారు. తేమ 17 శాతానికి తక్కువ ఉండాలని, మట్టి పెల్లలు 1 శాతం, పొల్లు 1 శాతం, రంగు మారిన చెడిపోయిన ధాన్యం 5 శాతం, గట్టిపడని తాలు 3 శాతం, ఇతర ధాన్యాలు 6 శాతం మించకుండా ఉండేలా రైతులను అవగాహన పరచాలని తెలిపారు. కేంద్రాల వద్ద రైతుల ధాన్యాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్స్ నిర్వహకులకు ఇవ్వాలని తెలిపారు. గతంలో ఓటిపి ప్రక్రియ ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ముఖ్యంగా ఈసారి రైతుల నుండి బయోమెట్రిక్ పద్ధతి ద్వారా ధాన్యం కొనుగోళ్ల చేయడం జరుగుతుందని, బయోమెట్రిక్ పద్ధతి గురించి రైతులకు తెలిసేలా గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. కొనుగోళ్లు పూర్తి కాగానే ట్యాబ్ ఎంట్రీ చేసి సకాలంలో రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీరియల్ ప్రకారం రైతుల నుండి కొనుగోలు చేయాలని, ప్రతిరోజు బయోమెట్రిక్, డేటా కలెక్షన్, రైతుల ఖాతాలలో ఎంత డబ్బు జమ అయిన వివరాలతో కూడిన డైలీ రిపోర్టు సకాలంలో పంపాలని, కొనుగోళ్ల ప్రక్రియపై తరచూ టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తామని, ఐకేపీ, మార్కెటింగ్, వ్యవసాయ అధికారుల సమ్వయంతో కొనుగోళ్ల ప్రక్రియను సాఫీగా విజయవంతం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.




## ఫొటో, వీడియో గ్రాఫర్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



*బోనకల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త*
మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో మండలంలోని ఫొటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేములూరి నాగరాజుదేవర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు మామిళ్ల నర్సరావు, ప్రధాన కార్యదర్శి చిట్టోజి శ్రీనివాసరావు, కోశాధికారి చేబ్రోలు నాగరాజు నూతన కార్యవర్గానికి మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మారగాని వెంకట్, బాలాజీ చింతల్, మండలాధ్యక్షులు నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, బోనకల్ మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కౌసల్య మృతికి సిపిఐ శ్రేణుల సంతాపం

*మోటకొండూర్ ప్రభాతవార్త:*
మండలంలోని తేర్యాలలో సిపిఐ సీనియర్ నాయకులు దొంతిరి జోగిరెడ్డి సతీమణి దొంతిరి కౌసల్య గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందడంతో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి గోద శ్రీరాములు, సహాయ కార్యదర్శి బోలగాని, సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కుస్మని హరిశ్చంద్ర, మండల కార్యదర్శి గాదేగాని, మానిక్యంలు ఆమె మృత దేహానికి సిపిఐ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ..తేర్యాలలో దొంతిరీ, జోగిరెడ్డి తన సతిమణి కౌసల్య గత 55సంవత్సరాల నుండి భారత కమ్యూనిస్టు పార్టీలో కీలకపాత్ర పోషించి గ్రామ శాఖ అభివృద్ధిపై ముందుండి నడిచారని, ఆమె గుండెపోటుతో మృతి చెందడం సిపిఐ పార్టీకి తీరని లోటని తెలిపారు. కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు బోళ్ల శ్రీనివాసు, సుబ్బురు, వెంకటేష్, గ్రామశాఖ కార్యదర్శి నల్ల, బిక్షం, బోంగు, బిక్షం మంకయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఏ తెలుగులో గోల్డ్ మెడల్ సాధించిన స్వాతి

**-గవర్నర్ తమిళిసై చేతులమీదుగా గోల్డ్‌మెడల్ స్వీకరణ**

*మోత్కూరు, ప్రభాతవార్త :*
మండలంలోని కొండగడప గ్రామానికి చెందిన దొండ స్వాతి హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు పూర్తి చేసి జనరల్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో శుక్రవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై చేతులమీదుగా గోల్ మెడల్ అందుకుంది. స్వామి 10వ తరగతి వరకు పాటిమట్ల ఉన్నత పాఠశాలలో చదివింది. దీంతో ఆమె గ్రామపెద్దలు, మోత్కూరు మండల ప్రముఖులు స్వాతికు అభినందనలు తెలియజేశారు. మోత్కూరు మండలానికే వన్నె తెచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి భరోసా పన్నాల చంద్రశేఖర్ రెడ్డి

*మోటకొండూర్ ప్రభాతవార్త:*
బాధిత కుటుంబానికి అండగా ఉంటామని బిజెపి రాష్ట్ర నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, భరోసా కల్పించారు. మండల పరిధిలోని దిలావర్పూర్ గ్రామానికి చెందిన సీసా రాజాలు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని పన్నాల అన్నారు. మల్లారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కార్యదర్శి పిసరి తిరుమల్ రెడ్డి, ఆనంతుల పాండురంగా రెడ్డి, సీసా, సత్యనారాయణ గౌడ్, చెక్క, శేఖర్, క్రాంతి కుమార్, చెక్క నరేష్, నమిలే బాబు, నమిలే సందిప్, చెక్క క్రాంతి, పాల్గొన్నారు.




# రేపటి నుంచి గణేష్ టెంపుల్‌లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

**- బ్రోచర్‌ను ఆవిష్కరించిన రెనోవేషన్ కమిటీ సభ్యులు**

*కొత్తగూడెం, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:*
పట్టణంలోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు జరిగే శ్రీ స్వర్ణ దుర్గ అమ్మవారి దేవీ శరన్నవరాత్రుల (అమ్మవారి నవరాత్రుల) మహోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఆలయ ప్రాంగనంలో ఆలయ ఈవో, రెనోవేషన్ కమిటీ సభ్యులు ఆవిష్కరించగా, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ వినీత్, జిల్లా అదనపు



కలెక్టర్ రాంబాబు, డీఆర్‌వో రవీంద్రనాథ్, డీఎస్పీ రెహమాన్, డీపీఆర్‌వో శ్రీనివాసరావు, త్రీటౌన్ సీఐ మురళిలను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాలు తనిఖీలు

**- రూ.3.84 లక్షల నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు**

*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:*
ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు జిల్లా సరిహద్దుతో పాటు అన్ని ప్రధాన కూడళ్లలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వచ్చిపోయే వాహనాలను విస్తృంగా తనిఖీ చేస్తున్నారు. డబ్బు, మద్యం, ఇతర సామాగ్రి అక్రమంగా తరలి పోకుండా ఉండేందుకు ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం అన్నపురెడ్డిపల్లి మండలం బూరుగుగూడెం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ.76 వేల నగదు, జూలూరుపాడు మండలం వినోభానగర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ.2.08 లక్షలు, ఏడూళ్లబయ్యారం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ.1 లక్ష నగదున పోలీసులు పట్టుకున్నారు. ఈ నగదుకు సంబంధించి సరైన ఆధారాలు చూపకపోవడంతో మొత్తం రూ.3.84 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## డ్రైనేజీలో పడిపోయిన గేదె

**- బయటికి తీసిన సిబ్బంది**

*పాల్వంచ రూరల్, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:*



నాసిరకంగా నిర్మించిన డ్రైనేజీ వల్ల మూగజీవం ఇరకాటంలో పడిపోయింది. పాల్వంచ మండలంలోని జగన్నాథపురం పెద్దమ్మగుడి వద్ద బీసీఎం రోడ్‌లో నిర్మాణ పనులు నాణ్యత లేకపోవడంతో డ్రైనేజీపై నిర్మించిన స్లాబ్‌పై పాడిగేదె ఎక్కగా అది కూలిపోయింది. దీంతో గేదె అరకాటంలో పడింది. గురువారం రాత్రి గేదె పడిపోగా శుక్రవారం నాడు గమనించిన వారు సర్పంచ్ అనితకు సమాచారం ఇచ్చారు. ఆమె స్పందించి కార్మికులు వెంకన్న, లాలూతో కలిసి జేసీబీ సాయంతో ఆ గేదెను బయటికి తీశారు.

## 15 క్వింటాళ్ల నల్లబెల్లం స్వాధీనం

*పాల్వంచ క్రైం, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:*
అక్రమంగా తరలిస్తున్న నిషేదిత నల్లబెల్లం (సారా బెల్లం)ను పాల్వంచ పట్టణ పోలీసులు పట్టుకున్నారు. జాతీయ రహదారిలో లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏపీ 31 ఏకే 0333 నంబర్ గల తవేరా వాహనంను పోలీసులు ఆపగా తప్పించుకొని గొల్లగూడెం వైపు వెళ్లింది. అనుమానం వచ్చిన పట్టణ ఎస్సై రాము వెంబడించగా డ్రైవర్ కారును గట్టాయిగూడెం వద్ద వదిలేసి పారిపోడు. పోలీసులు పరిశీలించగా అందులో 15 క్వింటాళ్ల నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



## పోలీసులకు లైసెన్స్ తుపాకులు సరెండర్

*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:*
ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున లైసెన్సు కలిగిన తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో మొత్తం 46 లైసెన్సు కలిగిన తుపాకులు ఉన్నట్లు తెలింది. అయితే ఇందులో బ్యాంకు సెక్యూరిటీకి 18 ఉన్నాయి. దీంతో పాటు కొత్తగూడెంలో 16 తుపాకులు ఉన్నాయి. అదే విధంగా ఇతరుల వద్ద లైసెన్సు కలిగి ఉన్న తుపాకులను ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు పోలీసుల ఆధీనంలో ఉంచనున్నారు. ఇందులో భాగంగా మొత్తం అన్నింటినీ స్వాధీన పర్చుకున్నట్లు అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

*నెక్కొండ, అక్టోబర్ 13, ప్రభాతవార్త*
నెక్కొండ మండలం పెద్దకోర్పోల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి సమక్షంలో పెద్ద కోర్పోల్ మాజీ సర్పంచ్ మేండే కుమారస్వామి, పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యులు గై సతీష్, వెంకటతండా ఉప సర్పంచ్ దరవత్ రవి, వార్డు మెంబర్ దారవత్ సురేష్, టైలర్ మాలు శుక్రవారం దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు లౌడియా తిరుమల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, పెద్ద కోర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల రవికుమార్, బొడ్డుపల్లి యాదగిరి, పెద్ద కోర్పోల్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యఓఉడు పరిపాటి కొమరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలు అత్రికమిస్తే చట్ట రీత్యా చర్యలు: ఎస్ఐ ఓంకార్

**-వివిధ రాజకీయ పార్టీల శ్రేణులకు ఎన్నికల నియమావళిపై అవగాహణ**

*తాడ్వాయి ప్రభాతవార్త:*



శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ గౌస్ అలాం, జిల్లా రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు ఎస్ఎస్ తాడ్వాయి పీఎస్ నందు ఎస్ఎస్ తాడ్వాయి ఎస్ఐ బోంకూరి ఓంకార్ యాదవ్ మండలం లోని వివిధ రాజకీయా పార్టీలకు చెందిన నాయకులను, కార్యకర్తలను పిలిపించి ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి వివరించారు. ఒకవేళ ఎన్నికల నియమాలు అత్రికమించి ఎవరైనా చేయకూడని కార్యక్రమాలు, పనులు చేసినట్లయితే వారిపై రిటర్నింగ్ అధికారి ద్వారా చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని తెలియజేశారు.

## నేటి నుంచి తీరొక్క పూల జాతర

**ఎంగిలిపూలతో మొదలు**

**తొమ్మిదిరోజుల పాటు వాకిళ్లన్నీ పూదోటలు**

**ఆడిపాడనున్న ఆడపడుచులు**

**ఉరూరా అంబరాన్నంటనున్న సంబరాలు**

*పరకాల,ప్రభాతవార్త*
తెలంగాణ ఆడపడుచులు సంబరంగా జరుపుకునే వేడుక బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాదిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ.ఇదో పూల పండుగ ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ అనే మాట వినగానే ముందుగా మనకు గుర్తుకు వచే ్చది పూలునైవేద్యాలు తొమ్మిది రోజులు జరుపుకునే ఈ పండుగ వేడుకతో ఒక్క రోజు మినహా మిగిలిన ఎనిమిది రోజుల ఒక్కో రకమైన నైవేద్యంతో బతుకమ్మకు సమర్పిస్తారు.శనివారం నుండి బతుకమ్మ వేడుకలను తొమ్మిది రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం ఆనవాయితీ.ఈ తొమి ్మది రోజులు తెలంగాణలో ఆడపడుచులు రోజుకో రూపంలో బతుకమ్మను పూజిస్తారు.ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై ఆడపడచుల ఆటపాటలతో దద్దరిల్లుతోంది.తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి ఆటపాటలతో పువ్వులను అమ ్మవారి రూపంగా కొలుస్తారు.తొమ్మిది రోజుల పాటు ఆడిపాడి గౌరి దేవిని అత్యంత భక్తి శ్రద్దలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూలసంబరం బతుకమ్మ పండుగ.తంగేడు మందార సీతజడపువ్వులు,గుమ్మడి గోరంటపూలు కట్లపువ్వులు గునుగు పువ్వులతో పాటు తీరొక్క పువ్వులతో బతుకమ్మ పాటలతో ఆరాధిస్తారు.ఈ వేడుక 9రోజుల పాటు ఈ పూలజాతర జరుపుకుంటారు.ఆత్మ గౌరవ పతాక బతుకమ్మ సాంస్కృతిక వైభవం బతుకమ్మ జీవన చైతన్యం బతుకమ్మ తంగేడు పూల సౌందర్య చిహ్నం బతుకమ ్మ అని ్న కలగలసి తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ ఒక్కేసీ..పువ్వేసి సందమామ అంటూ నేటి నుండి బతుకమ్మ సంబరాలు ప్రారంభం కాబోతున్నాయి.తెలంగాణ సంస్కృతి స ంప్రదాయాలకు నిలువుటద్దమైన బతుకమ్మ ఉత్సవాలకు ఆడపడుచులు రెడీ అయ్యారు.పువ్వుల పరిమళాలతో ప్రతి గడపలోనూ వెదజల్లనుంది. బతుకమ్మ పాటలతో 9రోజులు తెలంగాణ హోరెత్తిపోను ంది.

## విద్యుత్ అంతరాయం

**ఏఈ లక్ష్మణ్‌నాయక్**

*ఎల్కతుర్తి,ప్రభాతవార్త*
ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలలో నేడు రెండవ శనివారం కావడం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని టిఎస్ ఎన్పీడీసీఎల్ ఏఈ లక్ష్మణ్ నాయక్‌తెలిపారు.సబ్ స్టేషన్‌లో మరమ్మతులు దృష్ట ఎల్కతుర్తి, చింతలపల్లి, ఇందిరానగర్, గోపాలపూర్, సూరారం, బావుపేట్ ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు.ఇందుకు రైతులు ప్రజలు సహకరించాలని కోరారు.

## మద్యం అమ్మితే చట్టపరమైన చర్యలు

*దుగ్గొండి, అక్టోబర్ 13, ప్రభాతవార్త*
గ్రామాల్లో మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై పరమేష్ అన్నారు.మండల కేంద్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న యజమానులందరిని అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కౌన్సిలింగ్ ఇచ్చారు.దుగ్గొండి తహశీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేశారు.

# ప్రజల దాహార్తి తీర్చడం కోసం..

- సకాలంలో స్పందించాడు...
సమస్య పరిష్కరించాడు...
- రూ.10 వేల వ్యయంతో
సఫాయిబస్తీలో చేతిపంపు
మరమ్మతులు
- నియోజకవర్గ ఎమ్మెల్యే
అభ్యర్థి ఉదయ్‌కుమార్

కొత్తగూడెం, అక్టోబర్ 13 - ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని 18, 21 వార్డులకు సంబంధించి సుమారు 50



కుటుంబాలకు దాహార్తిని తీర్చే చేతి పంపు పాడైపోయి నెలల పాటు రోజులు గడుస్తున్న పాలకులు కానీ మున్సిపల్‌అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో అవార్డు ప్రజలు తాగునీటి కోసం అల్లాడారు. అక్కడున్న వార్డు ప్రజలకు అత్యంత అవసరంగా ఉన్న చేతిపంపు మరమ్మతులకు గుర్రైందని నెత్తినోరు మొత్తుకున్న సంబంధిత మున్సిపల్ కౌన్సిలర్ ముఖం చాటేయడంతో పాటు బాగు చేసేందుకు డబ్బులు లేవు వార్డు ప్రజలే కొందరు డబ్బులు వేసుకొని బాగు చేయించుకోండి అని ఉచిత సలహాలు ఇచ్చి తప్పించుకు తిరుగుతున్నారని వార్డు ప్రజలు వాపోయారు. సఫాయిబస్తీలో ఉన్న మరమ్మతులకు గురైన చేతి పంపును బాగు చేయండి బాబు అని ప్రాధేయపడుతూ వారి వారి వాట్సాప్‌ల ద్వారా అభ్యర్థుల మేరకు వెంటనే స్పందించిన కొత్తగూడెం ప్రజల శ్రేయోభిలాషి ఆజాద్ అధికార సేన రాష్ట్ర అధ్యక్షుడు, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇమంది ఉదయ్‌కుమార్ శుక్రవారం రాత్రి స్పందించారు. వెంటనే సఫాయిబస్తీ ప్రాంతానికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే దానిని బాగు చేయాలని అభ్యర్థన మేరకు రూ.10 వేలు సొంత ఖర్చులతో తక్షణమే బాగు చేసి ఆ చేతి పంపును వినియోగంలోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, గణేష్, సీమకుర్తి రామకృష్ణ, దశరథ్ రజ్వా తదితరులు పాల్గొన్నారు.




## మహిళా కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 13:



స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక అయిన బతుకమ్మ పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి సంప్రదాయ వస్త్రధారణలో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ చింతా శారద మాట్లాడుతూ... దేశంలోనే తెలంగాణ ప్రజల సంస్కృతి ప్రత్యేకతను కలిగిందని, ప్రజల భాష, ఆచారాలు, పండుగలు సహజసిద్ధమైన ప్రకృతికి ఆనవాలుగా నిలుస్తాయని, మానవ సంబంధాల చిరునామా అయిన బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జనహింత ప్రాంగణంలో బతుకమ్మ సంబురాలు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:



డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జనహిత ప్రాంగణంలో జరిగే బతుకమ్మ పండుగ సంబురాల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనాలని కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు అన్నారు. రేపటి నుంచి 9 రోజుల పాటు జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ సంబురాలను తొమ్మిది రోజులు జనహిత ప్రాంగణంలో కొత్తగూడెం నియోజకవర్గ మహిళలందరూ పాల్గొని బతుకమ్మ ఆట, పాటలతో ఉత్సాహంగా పాల్గొని చివరి 9వ రోజున బహుమతులు పొందాలని ట్రస్టు కో ఆర్డినేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చంద్రగిరి అంజి, ఆరెల్లి శ్రీను, ప్రభాకర్, జీవీఆర్ ప్రసాద్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అధికారంలోక రాగానే అంబసత్రం భూములకు హక్కు పత్రం కల్పిస్తాం: లక్కినేని

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:



తెలంగాణలో బీజేపీ పార్టీ అధికారంలోకి రాగానే అంబసత్రం భూములకు హక్కు పత్రం కల్పిస్తామని బీజేపీ నాయకులు లక్కినేని సురేందర్ అన్నారు. శుక్రవారం లాలుతండాలో పర్యటించిన ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలు చెప్పి ప్రరజలను మోసం చేసిందని ఆరోపించారు. అర్హులైన వారికి ఎలాంటి పథకాలు అందలేదని దుయ్యబట్టారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే అర్హులైన వారందరికీ అంబసత్రం భూములకు హక్కు పత్రాలు పంచుతామని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చూశారని చెప్పారు. ఇపనఉపడు బీజేపీ పార్టీని అదరించి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ప్రజల ఆశీస్సులు పార్టీకి అందించాలని లక్కినేని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను, దళితులను, ఆదివాసీలను, గిరిజనులను మోసం చేసిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, బీజేపీతోనే సొంతింటి కల నెరవేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ బాలాజీ నాయక్, మాలోత్ గాంధీ, మహాలక్ష్మీ, పార్వతి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అద్యక్షుడిగా కేశబోయిన

చంద్రుగొండ, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా చంద్రుగొండకు చెందిన కేశబోయిన నరసింహారావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆలిండియా కాంగ్రెస్ సేవా దళ్ అధ్యక్షుడు లాల్‌జీ దేశాయ్ ఎన్నిక ఉత్తర్వులు పంపారని కేశబోయిన నరసింహారావు చెప్పారు. కేశవబోయిన నరసింహారావు ఎన్నిక పట్ల చంద్రుగొండ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బొర్ర సురేష్ హర్షం వ్యక్తం చేశారు.

## పది మందిపై బైండోవర్ కేసులు నమోదు

చంద్రుగొండ, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:

చంద్రుగొండ మండలం తుండారం, చంద్రుగొండ పంచాయతీలకు చెందిన పది మంది పాత నేరస్తులను శుక్రవారం బైండోవర్ చేసినట్లు చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి అన్నారు. వీరిలో ఐదుగురు పాత నేరస్తులు, మరో ఐదుగురు గత ఎన్నికల్లో గొడవలను పాల్పడ్డారని,



వీరందరినీ స్థానిక తహసీల్దార్ సాదియా సుల్తానా ముందు బైండోవర్ చేశామన్నారు. తహసీల్దార్ సాదియా సుల్తానా లక్ష రూపాయలు పూచీకత్తుపై వారిని వదిలేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు చేయవద్దని ఆమె హెచ్చరించారు.

## అధిష్టానం ఎవరికి టిక్కెట్ ఇచ్చినా సంపూర్ణ మద్దతు

- కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ అడ్డా
- సూర్యాప్యాలెస్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

కొత్తగూడెం, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొత్తగూడెం అసెంబ్లీ టిక్కెట్ ఎవరికి కేటాయించినా వారికి సంపూర్ణ మద్దతు ఉంటుందని కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ అడ్డా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పారు. స్థానిక సూర్యాప్యాలెస్ హోటల్‌లో శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు, రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, దేవీ ప్రసన్న, రాయల శాంతయ్య, తూము చౌదరి, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేదిలు పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో ఎటువంటి వర్గ విభేదాలు లేవని, అందరం కలిసికట్టుగా గెలుపే దిశగా పనిచేస్తామన్నారు. త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం టిక్కెట్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికీ ఇచ్చినా మేమంతా కలిసి కట్టుగా గెలుపు కోసం పనిచేస్తామన్నారు. మల్లికార్జున్, పాల్ ఆంతోని, సకినాల వెంకన్న, వెంకన్న, జరీనా, ఎండీ ఖలీల్, దుర్గారాశి సతీష్, ఆయుబ్ ఖాన్, రాము, పండు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు పాల్వంచలో సీపీఐ విస్తృత కౌన్సిల్ సమావేశం: సాబీర్‌పాషా

పాల్వంచ, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) విస్తృత కౌన్సిల్ సమావేశం ఈ నెల 14వ తేదీన శనివారం పాల్వంచ పార్టీ కార్యాలయం సీఆర్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు భాగం హేమంతరావు, అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్నికలు, పార్టీ కార్యకలాపాలపై సమీక్ష, భవిష్యత్తు కర్తవ్యాలు, ప్రజా సంఘాల కార్యకలాపాలపై చర్చించనున్నట్లు సాబీర్ అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండలాలు, పట్టణాల కార్యదర్శులు, ప్రజా సంఘాల బాధ్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పరిశీలించిన నోడల్ అధికారి

పాల్వంచ రూరల్, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:



మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎన్నికల ప్రవర్తనా నియమావాళి నోడల్ అధికారి, జెడ్పీ సీఈవో విద్యాలత శుక్రవారం పరిశీలించారు. ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్‌లు, వాల్ పోస్టర్లు, రాజకీయ నాయకుల విగ్రహాలు, జెండా దిమ్మెలకు ముసుగులు వేయించారు. వాల్ రైటింగ్‌లను చెరిపివేయించారు. పోస్టర్లు తీయించారు. అదే విధంగా పంచాయతీల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఆమె వెంట మండల అధికారులు, పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సి విజిల్ యాప్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

**మాస్టర్ ట్రైనర్ కొండపల్లి శ్రీరామ్**

ఖమ్మం,అక్టోబర్ 13, ప్రభాతవార్త ః
ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన సీ విజిల్ యాప్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని మాస్టర్‌ట్రైనర్ కొండపల్లి శ్రీరామ్ శుక్రవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మదిరంలో పాత్రికేయులకు సివిజిల్ యాప్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న క్రమంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి వారిపై విజిల్ యాప్‌లో ఫోటో లేదంటే తీసి అక్కడ జరుగుతున్న అంశాన్ని తెలియచేయాలన్నారు. వెంటనే సమీపంలోని అధికారులు 100నిమిషాల్లోనే సమస్యను పరిష్కరిస్తారన్నారు. ఈ విషయాన్ని సమాచారం అందించిన వ్యక్తికి తీసుకున్న చర్యల గురించి తెలియ జేస్తామన్నారు. సి విజిల్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవటంతో పాటు ప్రజలు, ఓటర్లు సైతం దీనిని డౌన్‌లోడ్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శ్ఢాఖాధికారి విజయనిర్మల, ఎన్నికల విభాగం అధికారులు రాంబాబు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి





**-మణుగూరు తహాసీల్ధార్ రాఘవరెడ్డి, సీఐ రమాకాంత్‌లు**
**-మణుగూరులో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో ఎన్నికలపై అవగాహన సదస్సు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13 ః
ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని, ప్రతి అంశం ఎన్నికల నింబధనలకు లోబడి ఉంటుందని మణుగూరు తహాసీల్ధార్ వి. రాఘవరెడ్డి, సీఐ ఏ. రమాకాంత్ అన్నారు. మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు శుక్రవారం వారు వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో రెవెన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం సార్వత్రిక ఎన్నికలపై ప్రత్యేకంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ఫిర్యాదులు, అనుమతులు, నామినేషన్ ప్రక్రీయలను సులభతరం చేసేలా సీ-విజిల్, ఈ-సువిధ యాప్‌లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ-సువిధ యాప్ ద్వారా పార్టీల సమావేశాలకు సంబంధించి ముందస్తు అనుమతులు పొందవచ్చని అన్నారు. పొలిటికల్ పార్టీలకు చెందిన వారు వారి బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలు అందజేయాలన్నారు. అన్ని పార్టీల ప్రచారాలను ఎప్పటికప్పుడు కమిటీ ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. పినపాక నియోజకవర్గంలో 80 సంవత్సరాల వయస్సుపైబడి కలిగిన వృద్దులు 2800 మంది, దివ్యాంగులు 3669 మంది ఉన్నట్లు వారు తెలిపారు. వీరికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం వచ్చిందన్నారు. తప్పని సరిగా ప్రచార వాహానాలకు అనుమతులు తీసుకోవాలన్నారు. సభలు, సమావేశాలకు అనుమతులు అవసరమని అన్నారు. ప్రైవేట్ వ్యక్తుల ఇండ్ల వద్ద ఫ్లెక్సీలు పెట్టినా, పోస్టర్లు అంటిస్తే వారి అనుమతి తీసుకోవాలన్నారు. ఈ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు కోసం ఇక్కడికీ 3 కంపెనీల కేంద్ర బలగాలువస్తున్నాయని, సుమారు 500 మంది రానున్నారని వారు తెలిపారు. వీరితోపాటు అందుబాటులో ఉన్నా పోలీసులు విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు,రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రెజొనెన్స్ శ్రీనివాస నగర్‌లో బతుకమ్మ వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం,అక్టోబర్ 13, ప్రభాతవార్త ః
శ్రీనివాసనగర్‌లో రెజొనెన్స్ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ వస్త్రాలను ధరించి గౌరమ్మను ప్రతిష్టించి భక్తి శ్రద్దలతో ఆడుతూ, పాడుతూ విద్యార్ధీనీలు, ఉపాధ్యాయునీలు, ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకను నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా సీఐ అంజలి, శిరీష విచ్చేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ... తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమైన ఈ పండుగను ప్రాచీనకాలం నుండి సాంప్రదాయకంగా జరుపుకుంటున్నామని బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్వీ నాగేంద్రకుమార్, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఉపాద్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు అధికార అహంకారానికి నిదర్శనం

**సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

ఖమ్మం, ప్రభాతవార్త
సంక్షేమ పథకాలు దక్కాలంటే బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోవాలంటూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు అధికార అహంకారానికి నిదర్శనం అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ.. ఇతర పార్టీల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామంటూ తాతా మధు ఓటర్లను ప్రలోభపెట్టడంపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పోలీస్, రెవెన్యూ అధికారుల పట్ల అగౌరవ వ్యాఖ్యలపై ఆయా అసోసియేషన్‌లు స్పందించాలని తెలిపారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ప్రత్యేక నిఘా

**- సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారంపై దృష్టి**
**- కేంద్ర రాష్ట్ర పార్టీలు ప్రభుత్వ యంత్రాగాన్ని వినియోగించకూడదు**
**- రఘునాథపాలెం రైతువేదికలో సెక్టోరియల్ సమీక్ష**
**- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభి**

రఘునాథపాలెం అక్టోబర్ 13, ప్రభాతవార్త :
అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల మ్యానిఫెస్టోని దృష్టిలో పెట్టుకొని ప్రవర్తనా నియమావళి పకడ్బంధి ఆంక్షలు విధిస్తు కార్యాచరణను రూపొందించుకోవాలని ఖమ్మం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదర్శ్‌సురభి ఆదేశించారు. శుక్రవారం రఘునాథపాలెం రైతువేదికలో సెక్టోరియల్



అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా వివిధ అంశాలపై వివిధ శాఖల అధికారులు సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో చేయదగిన చేయకూడని వాటి విధి విధానలపై సూచనలు చేశారు. ఈ నెల 9వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజునుండి నామినేష్ల ప్రక్రియ పరిశీలన, ఉపసంహరణ, ముగింపు అనంతరం పార్టీల నేతలు అభ్యర్థుల ఎన్నికల క్రతువులో ప్రత్యేక దృష్టి సారించాల్సి వుంటుందన్నారు. కేంద్రం రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీలు ప్రభుత్వ యంత్రాగాన్ని ఉపయోగించకూడదన్న నిబంధల్లో స్పష్టత ఎన్నికలకు సంబంధించి ఎలాంటి తాత్కాలిక నియామకాలు చేపట్టకూడదని పేర్కొనబడి వుంది. ఎన్నికల విధుల్లో నియమితులైన సహాయ ఎన్నికల అధికా రి, బూత్‌లెవల్ అధికారులు ఓటర్లను చైతన్య పరచి ఓటర్ల జాబితాల పరిశీలన సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలు సి విజిల్ యాప్ ఎన్నికల్లో నిఘా పెట్టాల్సి ఉంటుందని వివరించారు. ఈ ఎన్నికల్లో యాప్ వినియోగం వల్ల నిఘాతో పాటు గతంలో జరిగిన ఎన్నికలకన్నా ఈసారి జరిగే ఎన్నికల్లో అక్రమాలు , ప్రలోభాలు, ఉండవని వివరించారు. యంసిసి, ఎఎస్‌డి జాబితాలను సిద్దంచేసి పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని కోరారు. నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తు ప్రచార పర్వం పోలింగ్ నమోదు ఓట్ల లెక్కింపు ముగిసేవరకు ఎన్నికల విధుల్లో ఉన్న బిఎల్‌వోలు, సెక్టోరియల్ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు వహించాలను స్పంష్టం చేశారు. ఈ సమావేశంలో తాహసీల్ధార్ లూథర్ ఫ్రాన్సిస్, ఎంపిడివో రామకృష్ణ, ఎవో భాస్కరావు, ఎంపివో శ్రీనివాస్‌రెడ్డి, పాల్గోన్నారు.



## పార్టీలకతీతంగా బీసీలు ఏకమవుతున్నారు

**- బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీలు**
**- బీసీలకు అన్యాయమే చేశాయి**
**- ఇంటింటా కరపత్రాల పంపిణీ**

ప్రభాతవార్త ఖమ్మం అక్టోబర్ 13 :



ఖమ్మంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీలు మొదటి నుండి బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయమే చేస్తున్నప్పకీ బీసీలు గుర్తించలేకపోయామని బీసీ జెఎసీ అధ్యక్షులు పాల్వంచ రామారావుతో కలిసి ఉత్సాహంగా చేయి చేయి కలిపి ఇంటింటికి బీసీల మేల్కొలుపు కరపత్రాలను పంపిణీ చేశారు. శుక్రవారం నగరంలోని యూపీహెచ్ కాలనీ హవేలీ ఖానాపురం బాలాజీ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటనలో భాగంగాఅన్ని వర్గాల ప్రజలను కలుస్తూ బీసీలకు జరుగుతున్న అన్యాయాలను వివరించి సహకరించవలసిందిగా కోరినారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలైనా ఖమ్మం నుండిగాని పాలేరు నుండి గాని ఒక్కసారైనా బీసీ ఎమ్మెల్యేని ఎన్నుకోలేకపోయినందుకు ఆవేదన వ్యక్తం చేశారు ప్రతిసారి అనేక పార్టీలు మారుతూ వచ్చే వారికి ఓట్లు వేస్తూ వారికి లేని పార్టీ కట్టుబాట్లు పనికిమాలిన పార్టీ సిద్ధాంతాలను అమాయకంగా నమ్మి పదవులు ఇవ్వకపోయినా కనీస గౌరవం ఇవ్వకపోయినా అవమానించినా పార్టీలకు జెండాలు మోసే బానిసల్లాగా పనిచేస్తూ మోసపోయామన్నారు. రాబోవు ఎన్నికలలో బీసీలందరూ పార్టీలకతీతంగా ఏకం కావాలని ముక్తకంఠంతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ చేసిన సేవలను ఎన్నటికీ మరవకూడదన్నారు. ఈ కార్యక్రమంలో టీవీ రాజు, దేరంగుల రాంబాబు, నీలగిరి శ్రీనివాస్ అల్లం సైదయ్య, చల్ల రామకృష్ణ, బసవరాజు కృష్ణ, యాద మోహన్, గోగుల శ్రీను వెంకన్న, గోపి, లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజుతో పాటుఅనేకమంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలి

**ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీలు సహకరించాలి :**

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



**ఖమ్మం, అక్టోబర్ 13, ప్రభాతవార్త ః**
ఎన్నికల సంఘం మార్గదర్శకాల కనుగుణంగా ప్రశాంత వాతావరణంలో శాసనసభ ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్ శుక్రవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రచార సభల నిర్వహణ సమావేశాల అనుమతులు, నిబంధనలు ఇతర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, ప్రతి అంశం ఎన్నికల నిబంధనకు లోబడి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ఫిర్యాదులు, అనుమతుతు, నామినేషన్ ప్రక్రియలను సులభతరం చేసేలా సీ విజిల్, ఈ సువిద యాప్‌లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సువిత యాప్ ద్వారా పార్టీ సమావేశాలకు సంబంధించి ముందస్తు అనుమతులను పొందవచ్చని తెలిపారు. పొలిటికల్ పార్టీలకు చెందిన వారు వారి బూత్ స్దాయి ఏజెంట్ల వివరానలు సమర్పించాలని కోరారు. ప్రచారాలను ఎప్పటికప్పుడు ఆయా కమిటీల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని నిబందనలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు తమ కార్యక్రమాలను నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, మాస్టర్ ట్రైనర్ కె శ్రీరామ్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి విజయనిర్మల, జిల్లా సహకార శాఖాధికారి



విజయకుమారి, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి కె ఉమాశంకర్, బీజేపీ పార్టీ ప్రతినిధి గంటెల విద్యాసాగర్, సీపీఐ పార్టీ ప్రతినిధి పపి వెంకటరమణరావు, ఐఎన్‌సి పార్టీ ప్రతినిధి వై బాలగంగాధర్ తిలక్, టీడీపీ పార్టీ ప్రతినిధి కె కరుణాకర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ఎన్ తిరుమలరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మదన్‌గోపాల్ పాల్గొన్నారు.






# పోడు కేసులన్నీ ఎత్తివేయాలి

**మిగిలిన భూములకు పట్టాలు ఇవ్వాలి**

**-సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఈనెల 1వ తేదీన ప్రిన్సిపాల్ చీఫ్ కన్సేరేటివ్ ఆఫ్ ఫారెస్టు అధికారి ఆర్ఎం డేబీయాల్ జీవో నెం, ఆర్సీ నెం.698743/2028 క్యూర్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం జీవో జారీ చేసిందని, దాని ప్రకారం పోడు పట్టాలు(ఆర్ఎస్ఆర్) పొందిన గిరిజనుల మీదు కేసులు దీపనసహరించుకోవాలని ఆదేశాలు వచ్చాయని, ఇది పాక్షిక విషయం, అన్యాయం అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తమ పోడు హక్కుల కోసం ఆదివాణీలు, పేదలు పోరాడారని, ఎన్నో కేసులు ఎదుర్కొన్నారని, వందలాది మంది జైళ్లకు వెళ్లారని, ఇప్పటికి చాలా మందికి తగిన విధంగా పట్టాలు పొందిన వారి మీదనే కేసులు ఎత్తివేయడం అన్యాయం అన్నారు. ఇది కేసీఆర్ ప్రజలకు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన వాగ్దానానికి భిన్నమని అన్నారు. అందరి మీద కేసులు ఎత్తివేయాలి పట్టాల హక్కులు అందరికీ అందజేయాలని, సర్వే చేయని చోట్ల సర్వేల నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా తరుపున పాలస్తీనా ప్రజలకు సంఘీభావం ప్రకటించారు. ఇజ్రాయెల్ దురాక్రమణను ఖండిస్తున్నామని, ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా, పాలస్తీనాకు మద్దతుగా వివిధ కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో గోకినేపల్లి వెంకటేశ్వరరావు పార్టీ జిల్లా కార్యదర్శి, పార్టీ జిల్లా నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, సి.వైపులయ్య, జి.రామయ్య పాల్గొన్నారు.



# స్మార్ట్ కిడ్జ్‌లో హోరెత్తిన బతుకమ్మ సంబురం

**బతుకమ్మలతో కనువిందు చేసిన చిన్నారులు, టీచర్లు**

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 3, ప్రభాతవార్త ః**
స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం బుతకమ్మ సంబురాలు హోరెత్తాయి. వివిధ రకాల పూలతో నేర్పుగా, ఒర్పుగా చిన్నిరులు బతుకమ్మలను తయారు చేశారు. తాము తయారు చేసిన బతుకమ్మలను పాఠశాల మైదానంలో ఉంచి వలయాకారం చుట్టూ చప్పట్లు, తాళాలతో నృత్యాలు చేస్తూ వేడుకలను కనువిందు చేశారు. మహిళా ఉపాధ్యాయులు పెద్ద బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మ గేయాలతో హుసారెత్తించారు. బతుకమ్మ పాటలతో అందరూ సృతి కలుపుతూ బతుకమ్మ వేడుకలను హోరెత్తించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాఒడెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ప్రతీకలు అని తెలిపారు. తరతరాలుగా మన గ్రామాలతో పాటు అన్ని ప్రాంతాల్లో ఉత్సవాలు ప్రత్యేకతను సంతరించుకున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# న్యూఇరాలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



**ఖమ్మం విద్యావిభాగం,అక్టోబర్ 13, ప్రభాతవార్త ః**
న్యూఇరా పాఠశాలలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ సంబురాలను కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఐవి రమణారావు, డైరెక్టర్ డా॥ పి భూమేశ్వరరావు మాట్లాడుతూ..... తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ, తెలంగాణ ఆడపడుచులు అంతా సంబురంగా జరుపుకునే వేడుకని, బందాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిన దాకపత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 13, ప్రభాతవార్త :**
ఖమ్మం వీడీయోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠవాలలో శుక్రవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో చిన్నారులు బతుకమ్మలను తయారుచేసి గౌరమ్మను ప్రతిష్టించి భక్తి శ్రద్దలతో పాటలు పాడుతూ, ఆడుతూ చప్పట్లు కొడుతూ విద్యార్దినీలు, ఉపాద్యాయులు, ఉపాద్యాయినీలు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకను నిర్వహించారు. ఈ వేడుక కనుల విందుగా సాగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నీలమ మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ స్త్రీలకు అతి ఇష్టమైన, ముఖ్యమైన పండుగ అని మొదటి రోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దులబతుకమ్మ అని , 9 రోజుల పాటు బతుకమ్మను ఆడతారని, తెలంగాన ప్రాంతానికి ప్రత్యేకమైన ఈ పండుగను ప్రాచీనకాలం నుండి సాంప్రదా యకంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అనం తరం పాఠశాల డైరెక్టర్ ఆర్వీ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.... బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ అని పూలు బాగా వికసించేకాలంలో జలవనరులు సమృద్దిగా పొంగిపొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి భూమితో, జలంతో, మానవ అనుబం ధాన్ని సంబురంగా జరుపుకోబడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## అధ్యాపకుడికి అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13 :



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పొక్కిలి భాస్కర్‌రావుకు సన్‌రైజ్ యూనివర్సిటీ రాజస్థాన్ వారు డాక్టరేట్ ప్రధానం చేసిన సందర్భంగా శుక్రవారం కళాశాలలో అధ్యాపకులు, ప్రిన్సిపల్ బి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. "శ్రీభూతం ముత్యాలు నవలా అనుశీలనం" అనే అశంపైన ప్రొపెసర్ యోహాన్‌బాబు ఆధ్వర్యంలో జరిపిన పరిశోధనకుగాను పీహెచ్‌డీ డిగ్రీని అధ్యాపకులు పొక్కిలి భాస్కర్‌రావుకు అందజేసినట్లు, తెలుగు విభాగంలో డాక్టరేట్ సాధించినందు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూటబుల్ జాబ్ సర్క్యులర్ జారీకి సహకరించాలి

**-మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13 :



ఎల్లవేళలా అమలులో ఉండే సూటబుల్ జాబ్ సర్క్యులర్ జారీ చేసేందుకు కార్మిక సంఘాలు సహకరించాలని కోరుతూ శుక్రవారం మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర సెక్రటరీ సీ. త్యాగరాజన్‌కు వినతి పత్రం అందజేశారు. ఐఎన్‌టీయూసీ బ్రాంచి నాయకులు, ఏరియా ఈపీఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ అయిన నగదు తిరిగి పొందొచ్చు

**సిఐ శివప్రసాద్**

పినపాక, అక్టోబర్ 13, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నందున జిల్లా వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు ముమ్మరం చేస్తున్న నేపథ్యంలో మండలంలో తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఇ.బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. ఎన్నికల నియామవళిని అనుసరించి 50వేల కంటే ఎక్కువ నగదు ఎవరైనా తీసుకు వెళ్లుతున్నట్లయితే నగదు సంభవించిన ఆధారాలు లేనట్లయితే సీజ్ చేస్తామని తెలిపారు. సీజ్ చేసిన డబ్బు జిల్లా ట్రెజరీ అధికారులు వద్ద జమ చేస్తామని నగదుకు సంబంధించిన సరైన ఆధారాలు చూపించినట్లయితే ఆ నగదును తిరిగి ఇవ్వడం జరుగుతుందని సిఐ శివ ప్రసాద్ తెలిపారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

**-తప్పుడు పోస్టులు, ఆరోపణలు చేస్తే తగిన చర్యలు తప్పవు**

**-మణుగూరు సీఐ ఏ.రమాకాంత్**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13 :

ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో ఎవరైనా సరే రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ అన్నారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. అసభ్యకరమైన చిత్రాలు, వీడియోలు, వ్యక్తిగత దూషణలు, వార్నింగ్‌లు ఇవ్వడం, అంతర్గత వివరాలు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయవద్దన్నారు. అన్ని రకాల సోషల్ మీడియాపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందన్నారు. తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెడితేవారిపై చట్ట ప్రకారం కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామ న్నారు. వాట్సాప్ గ్రూప్ మెయింటెన్స్ చేస్తున్న అడ్మిన్‌లే బాధ్యత వహించాల న్నారు. సమాజంలో వ్యక్తులపైగాని, సంస్థలపైగాని తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపణలు చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగామ్ టెలిగ్రామ్,



యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని తప్పుడు, విద్వేషకర పోస్టులు, ఆరోపణలు చేస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టేవారు జాగ్రత్తగా, అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా యువత అనవసరపు పోస్టులు, కామెంట్స్ పెట్టి వారి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఆయన తెలిపారు.

## ఎన్నికల నియమావళి పాటించాలి

**తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్**

పినపాక, అక్టోబర్ 13, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని తప్పని సరిగా పాటించాలని తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో పబ్లిక్, ప్రయివేట్, ప్రభుత్వ స్థలాల్లో ఉన్న ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లను తొలగించినట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## రూ.లక్ష నగదు స్వాధీనం

పినపాక, అక్టోబర్ 13, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇ.బయ్యారంలో ఆధారాలు లేకుండా తరలిస్తున్న లక్ష రూపాయలను పోలీసులు శుక్రవారం సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు సిఐ శివప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాం పురం గ్రామానికి చెందిన పూసల గణపతి, కారంకుమారి ఇ.బయ్యారం నుంచి సీతారాంపురం గ్రామానికి వెళ్లా ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఎవరైనా నగదును తరలించే నేపథ్యంలో సంబంధించిన నగదుకు ఆధారాలు కలిగి ఉండాలన్నారు. లేనట్లయితే ఆ నగదు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. స్వాధీనం చేసుకున్న లక్ష రూపాయలను ఫ్లయింగ్ స్క్వాడ్ టీంకు అందజేసినట్లు సిఐ తెలిపారు.

## సంఘమిత్ర కళాశాలలో బతుకమ్మ సందడి.!

**- ముందస్తు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినులు**

భూపాలపల్లి రూరల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సందడి కానవచ్చింది. శుక్రవారం కళాశాల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను జరుపగా ఉత్సాహం గా విద్యార్థినులు పాల్గొని బతుకమ్మ ఆడారు. సాంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మలను తీరొక్క పూలతో అందంగా అలంకరించి బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలతో పాటు..బతుకమ్మ డీజే పాటలతో కేరింతలు కొడుతూ స్టెప్పులేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంటెంట్ గుర్రపు రవిందర్, ప్రిన్సిపల్ హరికృష్ణ, అధ్యాపకులు మొగిళి, రాజేష్, రాజశేఖర్, మమత, ఉదయలక్ష్మి, మౌనిక, అనూష తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాల స్థావరాలపై పోలీసుల దాడి

**-ఆరుగురు వ్యక్తులు, మోటార్ సైకిళ్ళు, నగదు స్వాధీనం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం ఎస్సై గణేష్ తన సిబ్బందితో కలిసి కోడి పందాల స్థావరాలపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను మోటార్ సైకిళ్ళను నగదును శుక్రవారం స్వాధీన పరుచుకున్నారు. మండల పరిధిలోని చిన్నకమలాపురం గ్రామశివారులో కోడి పందాలు ఆడుతున్నారనే సమాచారంతో ఈ దాడులు నిర్వహించారు. పోలీసులను చూసి కొందరు పారిపోగా ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి రూ.3,900ల నగదు, రెండు కోడి పుంజులను స్వాధీన పరుచుకున్నారు. అలాగే 8 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడుదాం

గార్ల, అక్టోబర్13 ప్రభాతవార్త:

విద్యార్థి అమరవీరుల ఆశయాల సాధనకోసం పోరాడాలని పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం ఆవిర్భా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల పరిధి మద్దివంచ గ్రామంలో అర్ధశతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నగ్జల్బరీ శ్రీకాకుళ గోదావరిలోయ ప్రతిఘటనా పోరాటాల వెలుగులో భూర్జువా, సంస్కరణవాద సంఘాలకు భిన్నంగా విప్లవ విద్యార్థి సంఘం ఉదయించిందన్నారు. చెగువేరా సాహస స్ఫూర్తితో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించారని, విద్యార్థిరంగ సమస్యలే కాకుండా పీడిత ప్రజల విముక్తి కావాలని ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. గత ఐదు దశాబ్దాలుగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలను చేస్తుందన్నారు. దేశంలో మోడి ప్రభుత్వం విద్యారంగాన్ని కాషాయికరించడానికి సనాతన ధర్మాలను బోధించడానికి, మనువాద భావాజాలాన్ని విద్యార్థుల మెదళ్ళలోకి ఎక్కించడానికి పూనుకుంటుందని ఆరోపించారు. యూనివర్సిటీలను మతోన్మాద కేంద్రాలుగా మార్చడానికి ప్రయత్నిసునందన్నారు. రాష్ట్రంలో కేజీ టూ పిజి విద్యారంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నాయకులు పృధ్విరాజ్, మేఘన, తదితరులున్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు

కురవి, అక్టోబర్13,ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారులు వర్క్ అగ్రిమెంటన చేస్తూ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి డి.వై. గిరి ఆరోపించాడు. శుక్రవారం ఆయన మాట్లాడు తూ.. డోర్నకల్ నియోజకవర్గంలో గతంలో ప్రభుత్వం మంజూరు హామి ఇచ్చిన, గత వారంరోజుల క్రితం ప్రొసిడింగ్ వచ్చిన పంచా యతీ, ఇంజనీరింగ్ శాఖల పరిధిలో రెండు నియోజకవర్గాల్లో ఏఈ, డిఈఈలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి పనుల అగ్రిమెంట్ చేస్తున్నారన్నారు. అధికార పార్టీకి లబ్ధిచేకూర్చే విధంగా పనిచేస్తున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ చోరవ చూపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు పక్కబంధీగా ఉండాలి : పివో ప్రతీక్‌జైన్

## పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులు కలిగి ఉండాలి

*గుండాల, అక్టోబరు 13 (ప్రభాతవార్త) :*

మండలంలో ఎన్నికల ఏర్పాట్లు పకడ్ బందీగా ఉండాలని పినపాక నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ ఐటిడిఎ పివో ప్రతీక్‌జైన్ నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారి మణుగూరు డియస్పి రాఘవేంద్రరావులు అన్నారు. ముండల కేంద్రంలో శుక్రవారం ఎన్నికలు నిర్వహించే పోలింగ్ స్టేషన్లను వారు పరిశీలించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను పరిశీలించారు. సిసి కెమెరాలు ఎల్లప్పుడూ పని చేసేవిధంగా చూడాలని సంబంధిత అధికార్లకు ఆదేశాలు జారీ చేసారు. మండలంలోని శెట్టుపల్లి, శంబునిగూడెం, సాయనపల్లి, దామరతోగు తదితర పోలింగ్ కేంద్రాలను విజిట్ చేసి ప్రతీ పోలింగ్ స్టేషన్‌కు



ర్యాంపు, కరెంట్, టాయిలెట్స్ ఉండే విధంగా చూడాలని అధికార్లను ఆదేశించారు. అనంతరం సిఐ రవీందర్ మాట్లాడుతూ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించి ఓటింగ్ సజావుగా జరిగేవిధంగా చూడాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు అధికార్లకు, పోలీసులకు సహకరించాలని ఎన్నికల నియమ నిబంధలను పాటించాలని ర్యాలీలు, సభలకు తప్పనిసరిగా లిఖిత పూర్వకంగా పర్మిషన్ ఉండాలన్నారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్‌స్పీకర్లువాడరాదని ఇతర పార్టీ ఎన్నికల ప్రచారానికి, మీటింగ్‌లకు ఎలాంటి ఆటంకం కలిగించకూడదని అన్నారు. ఈ పర్యటనలో వివిధ శాఖల అధికార్లు తదితరులు పాల్గొన్నారు.




## సాహితి డిగ్రీలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు




*ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):*

ఇల్లెందు పట్టణంలోని సాహితి డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ వేడుకలకు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, డైరక్టర్లు యం.సి.నాగిరెడ్డి, సుధాకర్, మాధినేని శ్రీనివాస్, యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని పేర్కొన్నారు. నేటి సమాజంలో చదువులేకుండా బ్రతికే పరిస్థితి లేదని పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లాలంటే అత్యధిక మార్కులను సాధించాలని సూచించారు. సమాజంలో జరిగే మంచిన స్వీకరిస్తూ చెడుకు దూరంగా ఉండాలని అన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యంను సాధించేంత వరకు నిరంతరం కృషి చేస్తూనే ఉండాలని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను సాధించి వారి కలలకు సాకారంగా నిలవాలన్నారు.

## ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి



*గార్ల, అక్టోబర్13 (ప్రభాతవార్త):*

తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్రపోషించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాటాలు చేసిన ఉద్యమకారులను విస్మరించకుండా ప్రాధాన్యత ఇవ్వాలని ఉత్యమకారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మండల ఉద్యమకారులు పాల్గొన్నారు. రాజకీయ కక్ష్యంతో కార్యక్రమాన్ని విఫలమం చేయడం సబబుకాదని ఉద్యమకారులు ఆందోళన చేపట్టి ఈసందర్భంగా వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మెనిపెస్టోలో ఉద్యకారులకు సముచిత స్థానంతో ప్రాధాన్యత ఇవ్వాలని లేనియెడలా రాబోకాలంలో మరో ఉద్యమానికి సిద్ధమని అన్నారు. ఈకార్యక్రమంలో ఉద్యమకారుల నియోజక వర్గ కన్వినర్ కొమరాజు జగదీష్, నియోజకవర్గ ఉద్యమకారులు షేక్ యాకూబ్‌పాష, భూక్య శ్రీను, సాంబశిరావు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాల సాధనకు పోరాడుదాం




*గార్ల, అక్టోబర్13 (ప్రభాతవార్త):*

విద్యార్థి అమరవీరుల ఆశయాల సాధనకోసం పోరాడాలని పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం ఆవిర్భా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల పరిధి మద్దివంచ గ్రామంలో అర్ధశతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెగువేరా సాహస స్ఫూర్తితో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించారని, విద్యారంగ సమస్యలే కాకుండా పీడిత ప్రజల విముక్తి కావాలని ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. గత ఐదు దశాబ్దాలుగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలను చేస్తుందన్నారు. యూనివర్శిటీలను మతోన్మాద కేంద్రాలుగా మార్చడానికి ప్రయత్నిసునందన్నారు. రాష్ట్రంలో కేజీ టూ పిజి విద్యారంగం సంక్షోభంలో కూరుకపోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు పృథ్విరాజ్, చందు, చింటు, సతీష్, మేఘన, సంజన, దీపిక, తదితరులున్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు

*కురవి, అక్టోబర్13,(ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారులు వర్క్ అగ్రిమెంటన చేస్తూ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి డి.వై. గిరి ఆరోపించాడు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో గతంలో ప్రభుత్వం మంజూరు హామి ఇచ్చిన, గత వారంరోజుల క్రితం ప్రొసిడింగ్ వచ్చిన పంచాయతీ, ఇంజనీరింగ్ శాఖల పరిధిలో రెండు నియోజకవర్గాల్లో ఏఈ, డిఈలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి పనుల అగ్రిమెంట్ చేస్తున్నారన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదేశాలతో సంబంధించిన జిల్లా అధికారులు తొత్తులుగా మారుతున్నారన్నారు. అధికార పార్టీకి లబ్దిచేకూర్చే విధంగా పనిచేస్తున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ చోరవ చూపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## ఆడబిడ్డలకు ఎంతో ప్రీతికరమైన పండుగ బతుకమ్మ



*ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):*

తెలంగాణ ఆడబిడ్డలకు ఎంతో ప్రీతికరమై పండుగ బతుకమ్మ అన్ని ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ అన్నారు. శనివారం బతుకమ్మ వేడుకలు ప్రారంభం కానున్న సందర్భంగా ఆమె నియోజకవర్గ ఆడపడుచులకు బుతకమ్మ పర్వదినం శుభాకాంక్షలను తెలియజేశారు. తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజు రకరకాల పువ్వులతో బతుకమ్మలను పేర్చుతూ అందరూ కలసి బతుకమ్మ పాటలు పాడుతూ సాంప్రదాయ నృత్యాలు వేస్తూ సంతోషంగా గడుపుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ వేడుకలను అధికారికంగా నిర్వహించడంతో పాటు ఆడపడుచులకు చీరల పంపిణీ కార్యక్రమం సైతం చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని మతాల వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



*ఇల్లెందు రూరల్, (ప్రభాతవార్త):*

ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తుగా బుతకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విద్యార్థినులు బుతకమ్మలతో కళాశాలకు చేరుకుని కళాశాల ఆవరణలో బుతకమ్మ ఆటపాటలతో నృత్యాలు చేశారు. సాంప్రదాయ వస్త్రాలు ధరించి విద్యార్థినులు ఎంతో సంబురంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పోలారపు పద్మ, సిపిడిసి ప్రధాన కార్యదర్శి పులిగళ్ల మాదవరావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అధ్యాపకులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా వింటూ కళాశాలకు పేరు వచ్చేలా ఫలితాలను సాధించాలని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలోనే ఇల్లెందు డిగ్రీకళాశాలకు ప్రత్యేక గుర్తింపును సాధించేలా అధ్యాపకులు, విద్యార్థులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంతో శ్రమించి బతుకమ్మలను పేర్చిన వాటిలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, ఎస్.బిందు, అకడమిక్ సమన్వయకర్త శేఖర్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్, రమేష్, చెంపరత్నమ్మ, ఇంద్రాణి, శారద, రాజు, సరిత, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సైదాపురం గ్రామంలో 11 మంది బైండోవర్

*యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):*

యాదగిరిగుట్ట సీఐ యం రమేష్ తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో గతంలో ఎన్నికల సమయం, దసరా పండుగలలో జరిగిన కేసుల నేపథ్యంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎవరు గొడవలు పెట్టుకోవద్దని, శాంతిభద్రతలకు భంగం కలిగించొద్దని యాదగిరిగుట్ట తహసిల్దార్ సమక్షంలో 11 మందిని యాదగిరిగుట్ట పోలీసులు బైండోవర్ చేశారు. అలాగే గ్రామంలో మద్యం అమ్మకాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. ఎవరైనా ఇట్టి బైండోవరిని ఉల్లంఘించినచో చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రాబోయే ఎన్నిలను దృష్టిలో పెట్టుకుని స్థానిక సీఐ యం.రమేష్ మరియు ఎస్సై రమేష్‌లు గురువారం గ్రామంలోని యువకులకు తెలియజేశారు.




# తపాళాశాఖలోని పథకాలపై ప్రజలకు అవగాహన సదస్సు

*దమ్మపేట ఏజెన్సీ, ప్రభాతవార్త:*
దేశ వ్యాప్తంగా పోస్టల్ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో దమ్మపేట తపాళాశాఖ ఎస్‌వో మందపల్లి బీవోను డిసిడిపి అవగాహన కార్యక్రమాన్ని మందపల్లి షిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో మందలపల్లి బిపిఎం మత్తె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్‌పిఎం జి. దేవకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్వంచ ఐపివో కె. ప్రవీణ్ కుమార్, పాల్వంచ సబ్ డివిజన్ ఎంవో శేషులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి వారు మాట్లాడుతూ పోస్టాఫీస్‌లోని వివిధకాలు ఐపిపిబి ఖాతా ఓపినింగ్, ఏఇపిఎస్ కమిషన్ లేకుండా ఆధార్‌తో బ్యాంకు డబ్బును పొందుట,






ఆధార్ షీడింగ్, మొబైల్ నెంబర్ లింక్, ఆసరా పింఛను, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూ. 399తో రూ. 10 ప్రమాద భీమా పథకం, ఆర్‌డి రికవరింగ్ డిపాజిట్, సేవింగ్ బ్యాంక్, సుఖన్య సమృద్ధి పథకం, మహిలా సమాన్ సేవింగ్ సర్టిఫికెట్ తదితర పథకాల గురించి ప్రజలకు అర్ధమయ్యే రీతిలో స్టాల్స్‌ను ఏర్పాటు చేసి పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఐపివో కె. ప్రవీణ్ కుమార్ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎంపిడివో నాగేశ్వరరావు, ఏఈవో దీప్తి మరియు మండల పరిధిలోని 20 బ్రాంచ్ కార్యాలయాల సిబ్బంది, మందపల్లి పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

*హసన్‌పర్తి అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్‌పర్తి మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలోని ఉపాధ్యయునిలో విద్యార్థినిలు పట్టు వస్త్రాలను ధరించుకొని. పండుగ వాతావరణంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజిస్తూ జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణ ఆడపడుచులకు మాత్రమే దక్కిన గొప్ప పండుగ బతుకమ్మ పండుగని కొనియాడారు. అనంతరం పాఠశాల తెలుగు ఉపాధ్యాయినిరాలు విజయ రాణి బతుకమ్మ పండుగ యొక్క పూర్వపరాలను విద్యార్థులకు వివకించాకె. సుమారు రెండు గంటల పాటు విద్యార్థులకు బతుకమ్మ ఆటపాటలతో కేరింతల కోడుతూ నృత్యాలు చేస్తూ కోలాటాలతో పాటలు పాడారు. అనంతరము రావణాసుర వద కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థులంతా బాణసంచాలతో నిర్వహించి గ్రామంలో ముందుగానే రావణాసుర వధ జోసెఫ్ తీసుకువచ్చారు. ఈ వేడుకల్లో పాఠశాల యజమాన్యం కల్పనా రెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, సదానందం, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిరండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ను కూకటి వేళ్ళతో పెకిలించాలి

### ..కేంద్ర సహకార శాఖ మంత్రివర్యులు బి.ఎల్ వర్మ

*హసన్‌పర్తి అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
వర్ధన్నపేట నియోజకవర్గం హసన్పర్తి 66వ డివిజన్ కేంద్రంలో భారతీయ జనతాపార్టీ యువమోర్చ పార్లమెంట్ ప్రవాస్ యోజన యువమోర్చా సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సహాయక మంత్రివర్యులు బిఎల్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిజెపిలో యువకులు దేశ రక్షకులని యువ మోర్చ కార్యకర్తలే రేపటి నాయకులని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ బలహీనపడిందని ఉత్తరప్రదేశ్ లో కాంగ్రెస్ ఉనికే లేదని కాంగ్రెస్ హయాంలో పన్నెండు లక్షల కోట్ల అవినీతిలో మంత్రులు జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. తెలంగాణలో బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయమని కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంతో నిరుపేదలకు ప్రయోజనం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, హామీలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు, కొండేటి శ్రీధర్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, మాజి శాసన సభ్యులు రాజేశ్వరరావు, నాగరకర్నూల్ పార్లమెంట్ ప్రభారీ ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీటారి అశోక్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేశ్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ప్రభారీ మురళీధర్ గౌడ్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఉమారాణి, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, రాష్ట్ర ఎస్సి మోర్చా అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, కో కన్వీనర్ అల్లం నాగరాజు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరరావు, యువ మోర్చ అధ్యక్షులు తీగల భారత్ గౌడ్, మండల డివిజన్ అధ్యక్షులు యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## ఆర్లపెంటలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



*దమ్మపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని ఆర్లపెంట గ్రామంలో టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ అభయహస్తం 6 కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల గురించి వివరిస్తూ ప్రచారం జరిపారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు ఒక అవకాశం ఇద్దామని రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకే ఓటేద్దాం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అభయహస్తం 6 గ్యారెంటీలను అమలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, పొదిలి జ్యోతి, కాక నాగమణి, ఎస్‌కె షకూర్, కొమరం ప్రసాద్, యశోద, సోమమ్మ పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ

*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*




లివింగ్ శాక్రిఫైజ్ మినిస్ట్రీస్ (ఎల్ఎస్ఎం) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మమహిళలకు ఉచితంగా కుట్టు మిషన్‌ల పంపిణీ నిర్వహించారు. మండల పరిధిలోని నారాయణపురం, బోరాలగుట్ట గ్రామాలకు చెందిన 30 మహిళలకు సంస్థ డైరెక్టర్ దేవ సమాయం ఆధ్వర్యంలో కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. ఉచితంగా వారికి టైలరింగ్ శిక్షణ తరగతులు కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు జక్కుల రాంబాబు, తోట రవి, సామ్యేలు, నాగమణి, తాటి సురేష్, యుగంధర్, వనం బాబూరావు, బోడపాటి సత్యనారాయణ, శింగలదేవి సత్యనారాయణ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అరవింద పబ్లిక్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు

*ఖిలా వరంగల్ అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
ఖిలా వరంగల్ మండలం 42వ డివిజన్ రంగశాయిపేట లోని అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలు, కోలాటాలు, నృత్యాలతో అలరింప చేశారు. ఈ వేడుకల లో పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ ప్రకృతిని పవిత్రంగా ఆరాధించే పండుగ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ అస్తిత్వానికి నిదర్శనం బతుకమ్మ అని అన్నారు. పువ్వుల్ని పూజించడం ఈ పండుగ గొప్పతనం అని భక్తి శ్రద్దలతో తెలంగాణ ఆడపడుచులు ఈ పండుగను ప్రత్యేకంగా జరుపుకొంటారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

.............

## రాష్ట్రస్థాయిక్రీడలకు ఆశ్రమ బాలికలు ఎంపిక

*దమ్మపేటరూరల్,అక్టోబర్ 13 ప్రభాతవార్త :*



ఈ నెల 13 వతేదీన ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అండర్ 17 బాలికల వాలిబాల్ పోటీలలో మండలానికి చెందిన పెద్దగొల్లగూడెం ఆశ్రమ బాలికలు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కాబడ్డారు. పి. కీర్తన 10 వతరగతి, పివి పూజ 8 వతరగతి, కె. జ్యోత్స్న 10 వతరగతికి చెందిన ముగ్గురు విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి వాలిబాల్ కు ప్రథమ స్థానంలో ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె. విజయ లక్ష్మీ, పిడి ఎ. వెంకటేశ్వరరావు, పిఇటి కె. నాగమణి, పాఠశాల ఉపాధ్యా బృందం బాలికలను అభినందించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాఉరాలు నాగమణి మాట్లాడుతూ గిరిజన బాలికలు విద్యలోనే కాక ,ఆటల్లోనూ రాణిస్తున్నారని అన్నారు. చిన్న వయస్సునుండి విద్యార్థిలలో ఉన్న ప్రతిభను గుర్తించి తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు వారికి ప్రోత్సామాన్ని అందించాలని ఆకాంక్షించారు. క్రీడలలో ప్రావిణ్యత ఉన్న బాలికలకు చక్కని పౌష్టికాహారం అందిస్తే మరింతగా ఆరోగ్యవంతంగా, ధృడంగా శారీరకంగా ఉంటారని, ఎక్కువగా శిక్షణ పొందడం వలన కూడా క్రీడలలో ప్రతిభను పొందవచ్చునన్నారు. పలువురు గ్రామస్థులు కూడా విద్యార్థినిలను, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు.

## పట్వారిగూడెంలో మృతిక శివలింగాల తయారీ



*దమ్మపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పట్వారిగూడెంలో గల రామాలయం, కల్యాణ మండపం ప్రాంగణం నందు గత రెండు రోజులుగా మృతి శివలింగాలను భక్తిశ్రద్ధలతో తయారు చేస్తున్నారు. శుక్రవారం క్యాబినేట్ సెక్రటరీ దారా మల్లిఖార్జునరావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జంగాల రాము, క్లబ్ అధ్యక్షుడు పరిటాల నాగచక్రధర్‌రావు, కార్యదర్శి పైడి రాంబాబు సభ్యులు శివదేవి, రామచంద్రరావు, ఈశ్వరి, రత్నా దేవి, దివ్య తదితరులతో పాటు నాగుపల్లి, ములకలపల్లి, జగన్నాధపురం, జగ్గారం, అంకంపాలెం, సుధాపల్లి, పార్కెలగండి, చిల్లగుంపు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని శివలింగాలను తయారు చేశారు.

## పోలీస్ తనీఖీల్లో ముగ్గురు గంజాయి స్మగ్లర్లు అరెస్టు

*వరంగల్ క్రైం అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
రెండు వేర్వేరు సంఘటనల్లో గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడతున్న రెండు ముఠాల్లో ముగ్గురు సభ్యులను ఇంతేజార్ గంజ్, మీల్స్‌కాలనీ పోలీసులు అరెస్టు చేసారు. వీరిని నుండి సూమారు పది లక్షల విలువ గల 50కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో ఒడిషా రాష్ట్రానికి చెందిన జన్కర్ మెహెర్ (24), మోహన్ చలన్ (33), జ్యోతి ప్రకాశ్ దలాయి(34), లు ఉన్నారు. సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి వివరాలను వెల్లడిస్తూ పోలీసులకు పట్టుబడిన రెండు ముఠాలకు చెందిన సభ్యులు గంజాయిని రైలు ద్వారా అక్రమ రవాణా చేసేందుకు సిద్ధపడ్డారు. ఈ రెండు ముఠా సభ్యులు ఆంధ్ర, ఒడిషా సరిహద్దులోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో తక్కువ ధరకు గంజాయిని కోనుగోలు చేసేవారు. కోనుగోలు చేసిన గంజాయిని ఎక్కువ ధరకు, హైదరాబాద్, మధ్య ప్రదేశ్ మహరాష్ట్రల్లో అమ్మేందుకు సిద్ధపడి. నిందితులు రెండు వేర్వేరు రైళ్ళల్లో ఇతర రాష్ట్రాలకు బయలుదేరారు. గంజాయిని వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో విక్రయించాలని మరో స్మగ్లర్ జ్యోతి ప్రకాశ్ వరంగల్ రైల్వే స్టేషన్ ముందుగావుండా, మిగితా ఇద్దరు నిందితులు శివనగర్ ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుచుండగా ఇంతేజార్ గంజ్, మిల్సాకాలనీ పోలీసులు తనీఖీలు నిర్వహిస్తుండగా నిందితుల నుండి 33కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోని వారిని తదుపరి విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ తరలించారు.

# స్లాబ్ కల్వర్టు కోసం రైతులు ఎదురుచూపులు

- వ్యవసాయ పనులకు అడ్డంకిగా మారిన లో లెవల్ కల్వర్టు- స్లాబ్ కల్వర్టు నిర్మాణమే సమస్యకు పరిష్కారం

కారేపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త : వర్షాకాలం వచ్చిందంటే వ్యవసాయ పనులకు వెళ్లాలంటే రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలు కురిస్తే ఇక కుంటలు, చెరువులు, అలుగులు పోస్తుంటే ఈ రహదారిన మార్గంలో వ్యవసాయ పనులకు వెళ్ళే రైతులు అలుగు తగ్గేవరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఐటీడీఏ అధికారులకు ఈ ప్రాంత గిరిజన రైతులు రహదారి మరమ్మత్తుల నిమిత్తం నిర్మాణం చేసే పనులలో పైపు కల్వర్టు వేయకుండా స్లాబ్ కల్వర్టు నిర్మాణం చేపడితే రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..... సింగరేణి మండల పరిధిలోని సీతారామపురం నుండి లాల్‌తండా, మోకాళ్ళ రామయ్య గుంపు గ్రామానికి వెళ్ళే రహదారి మార్గంపైన ఉన్న ఎదుళ్ళవాగుపై స్లాబు కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, అప్పుడే వరద నీటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఆ ప్రాంత గ్రామస్తులు పేర్కొన్నారు. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయితీలో కల్వర్టు వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగండ్ల జగన్‌తో కలిసి గ్రామస్తులు కల్వర్టును శుక్రవారం పరిశీలించారు. ఈ



సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగండ్ల జగన్ మాట్లాడుతూ.... సుదిమళ్ళ చెరువులో అలుగుపడిన ఎదుళ్ళవాగు సుదీర్ఘంగా ప్రయాణిస్తూ సీతారాంపురం గ్రామంలోని క్లవర్టు కింద నుంచి ప్రవహిస్తుందని, వర్షాకాలం వరదకు రోడ్డు కోతకు గురై ప్రతి సంవత్సరం తీవ్రమైన ఇబ్బదులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సుమారు 2 కిలో మీటర్ల దూరం కలిగిన ఈ రహదారిపై రూ. కోటి 30లక్షల వ్యయంతో ఒకటిన్నర కిలో మీటర్ల వరకు రోడ్డు నిర్మాణం పనులు ఇటీవల ప్రారంభమైయ్యాయి. అయితే పాత కల్వర్టు నిర్మాణం సమయంలో సిమెంట్ పైపులు వేయడంతో వరద నీరు సరిగా వెళ్ళక తరచు రోడ్డు కోతకు గురై, వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో సుమారు 10రోజులకు పైగా గ్రామాలకు రాకపోకలు సాగించడం ఆగిపోవడం పరిపాటిగా జరుగుతుందన్నారు. ఈ కల్వర్టు



దాటుకొని లాల్‌తండా, మోకాళ్ళ రామయ్య గుంపు ప్రజలు తమ గ్రామాలకి ప్రయాణాలు సాగిస్తే, సుమారు 2వేల ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించి, సీతారాంపురం, అనంతారంతండా, కొత్తూరుతండాతో పాటు పరిసర గ్రామాల రైతులు సైతం ఈ కల్వర్టు గుండానే ప్రయాణాలు సాగిస్తారని తెలిపారు. స్లాబ్ కల్వర్టు నిర్మాణం చేపట్టడంతో వరద నీరు సులువుగా ప్రవహించి రాకపోకలకు అంతరాయం కలగకుండా ఉంటుందని, ఈ విధంగా నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుండ్ల జగన్నాథం, ఈసం రాములు, బలువురి వీరభద్రం, అజ్మీర బాబులాల్, మోకాళ్ళ బాలకృష్ణ, మోకాళ్ళ రమేష్, మోకాళ్ళ బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.




## జగ్గయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన విజయబాయి



కొణిజర్ల,అక్టోబర్13,ప్రభాతవార్త: మండల పరిధిలోని గోపవరం గ్రామానికి చెందిన నేలపట్ల జగ్గయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం జగనగయ్య దశదిన కార్యక్రమానికి వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోతు విజయబాయి హాజరై జగ్గయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి అతని సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి గోసు మధు, రాయల పుల్లయ్య, కోసూరి శ్రీనివాసరావు, గుండ్ల కోటేశ్వరరావు, తుల్లూరి నవీన్, బానోతు నర్సింహారావు, సురభి వెంకటప్పయ్య, బండారు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

వైరా రూరల్, అక్టోబర్13,ప్రభాతవార్త: తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ అన్నారు. గురువారం వైరాలో న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో జరిగిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న బానోతు మదన్‌లాల్ బతుకమ్మకు పూజలు నిర్వహించారు. అనంతరం మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పండుగ ప్రఖ్యాతి చాటి చెప్పిందన్నారు. ప్రతి దేశంలోను, రాష్ట్రంలను బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగను పెద్దఎత్తున నిర్వహించడం జరిగిందన్నారు. న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో భూమేష్, కపా



మురళీకృష్ణ, కుర్రా సుమన్ లగడపాటి ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో ఎంత పెద్దఎత్తున బతుకమ్మ సంబరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. పాఠశాలలో బతుకమ్మ సంబరాలు పండుగ ప్రాముఖ్యతను తెలిసే విధంగా చేయడం ఎంతో మంచిది కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, మోరంపూడి ప్రసాద్, రామారావు, మిట్టపల్లి సత్యంబాబు, ఏదునూరు శ్రీనివాసరావు, మరికంటి శివ, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మేదరమెట్ల రాము, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మూల దుర్గాప్రసాద్, వుంద్రు శ్యామ్‌బాబు, ఆదూరి ప్రేమ్‌కుమార్, హనుమకొండ రమేష్, గుజ్జర్లపూడి దేవరాజు, ఏలూరు నర్సింహారావు, మాదర్ల శంకర్, ఇలాసాగరం నరేష్, నారపోగు కిరణ్, మెండెం కృష్ణంరాజు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో దేవినవరాత్రులు



కారేపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కారేపల్లిలో కొలువై ఉన్న పెద్దమ్మతల్లి ఆలయంలో అక్టోబర్ 15వ తేదీ నుండి దేవి నవరాత్రులు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు మండేపూడి శ్రీనివాసరావు శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవీ నవరాత్రులకు సంబంధించిన కరపత్రాలను ఆలయ ఆవరణలో భక్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ నెల 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు అమ్మవారి నవరాత్రులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం 24వ తేదీ సాయంత్రం ఆలయంలో శమీ పూజ కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. పూజ నిర్వహించదలచిన వారు ఆలయంలో సంప్రదించాలని కోరారు.

# అతి పెద్ద పూల పండుగ బతుకమ్మ

వైరారూరల్,అక్టోబర్13,ప్రభాతవార్త: బతుకమ్మ పండుగ సైన్స్ పరంగామ శాస్త్రీయత పరంగాను పూర్వకాలం నుండి ప్రత్యేక గుర్తింపు పొందిందని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. ఖానాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు గంజినబోయిన రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు బతుకమ్మ పండుగ యొక్క విశిష్టత వాటి యందు ఉపయోగించే పూల యొక్క ప్రత్యేకత నవరాత్రులు చేసేటువంటి రోజువారి విశిష్టతలు ఆయన వివరించారు. ఈ పండుగను పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు బతుకమ్మ పోటీలు నిర్వహించి లయన్ నంబూరు రామారావు, శ్రీదేవి దంపతుల సహకారంతో పాఠశాల వారి ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సృజన,



చింతోజు నాగేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు జి.రామకృష్ణ, వి.బిక్షారావు, షేక్ జరీనా, బి.రాము, విద్యా కమిటీ చైర్మన్ షేక్ నసీం, గ్రామస్తులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలతో హస్తం పార్టీకి అధికారం ఖాయం



కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త: 6గ్యారంటీ స్కీంలతో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని పొంగులేటి ప్రధాన అనుచరుడు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్‌అన్నారు. కాంగ్రెస్ నేత కోరం కనకయ్య ప్రచార పోస్టర్లను కామేపల్లి మండలం కొత్తలింగాలలో శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించనుందని ధీమాను వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ విజయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదర్శంగా నిలవనుందని అన్నారు.రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో ఎక్కువ సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10/10 సీట్లు సాధించి కాంగ్రెస్ సత్తాను చాటానుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## స్థానిక నాయకులకు పోటీ చేసే అవకాశం కల్పించాలి

కారేపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త : వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో బీజేపీ కార్యవర్గం స్థానిక నాయకులకు పోటీ చేసే అవకాశం కల్పిస్తే పార్టీ మనుగడకు ఉపయోగకరంగా ఉంటుందని వైరా నియోజకవర్గ ఆశావాహుడు జిల్లా అధికార ప్రతినిధి కట్టీ రాంప్రసాద్ శుక్రవారం పేర్కొన్నారు. హైదరాబాదులో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు సృతిని రాంప్రసాద్ కలిసి స్థానిక అవకాశం కల్పించాలని వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల బరిలో జడ్పీటీసీగా పోటీలో చేసిన తనకు 3వేలుకు పైగా ఓట్లతో ఓటర్లు బీజేపీ పార్టీని ఆదరించినట్లుగా తెలిపారు.ఆదివాసీనాయకుడిగా,బీజేపీ కార్యక్రమాలలో చురుకుగా పనిచేస్తూ ఉన్నానన్నారు. వైరా నియోజకవర్గంలో ఇప్పటివరకు ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఇతర ప్రాంతాలకు చెందిన వారని, మండలంలో బస్వాపురం



గ్రామానికి చెందిన తనకు నియోజకవర్గ అభ్యర్థిత్వం ఖరారు చేస్తే ఇతర మండలాలు సైతం మద్దతు తెలుపుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండపల్లి ప్రదీప్, తురక నారాయణ, ఈసాల రాంబాబు, కొల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య మనుగడకు ఓటే ఆయుధం

## ..వరంగల్ జిల్లా స్వీప్ ఐకాన్ చందా విజయ్ కుమార్

వరంగల్ అక్టోబర్ 13 (ప్రభాతవార్త): ఏవివి డిగ్రీ కళాశాల స్వీప్ సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమాన్ని స్థానిక ఏవివి డిగ్రీ కళాశాలలో నిర్వహించాడం జరిగినది. ఈ కార్యమ్రానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా స్వీప్ ఐకాన్ డాక్టర్ చందా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఓటర్లు నీతి, నిజాయితీ, నిస్వార్థము, సేవాగుణము గల వారిని ఎన్నుకోవడం ద్వారా సవరిపాలన సాధ్యమవుతుందని తద్వారా ప్రజాస్వామ్యం, దేశము అభివృద్ధి చెందుతుందని, రాబోయే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభావాలకు లొంగకుండా మంచి వ్యక్తిని ఎన్నుకొని ప్రజాస్వామ్యం ని కాపాడి దేశ అభివృద్ధి కి తోడ్పడాలని అన్నారు. అలాగే స్వీప్ నోడల్ అధికారి నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొని మంచి వ్యక్తికి ఓటేయాలని అందులో ముఖ్యంగా యువత ఓటు ద్వారా తమ భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.భుజంధర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు, భవాని కళాశాల అంబాసిడర్ కోమాకుల జయజ్ఞ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లాపురం బిఆర్ఎస్ నూతన కమిటీ

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త): యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కర్రే బీరు మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా పిట్టల రాజు, యువజన విభాగ అధ్యక్షులుగా ఉపేంతల రమేష్, ప్రధాన కార్యదర్శిగా దాసరి శ్రీకాంత్, గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు మరియు సభ్యులు ఏకపక్ష నిర్ణయం తీసుకోగా మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య , మండల కమిటీ సభ్యులు మీట్ట వెంకటయ్య, చొల్లెరు సర్పంచ్ తోటకూరి బీరయ్య, పల్లేపాటి బాలయ్య, ఉప సర్పంచుల ఫోరం కన్వీనర్ రేపాక స్వామి, కసాన్ శ్రీనివాస్, ఎన్నికైన వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటే రమేష్, దుద్దుల రాజు, చల్లూరి రామస్వామి, దేవరుప్పల నరేందర్, సీనియర్ నాయకులు కారింగుల కిష్టయ్య, చల్లూరి స్వామి, శిక నర్సింహులు, వేముల మాధవరెడ్డి, గిరెడ్డి, కర్రె చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, భాస్కర్, కృష్ణస్వామి, పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వాహనాల తనిఖీలు

భీమదేవరపల్లి అక్టోబర్ 13 (ప్రభాతవార్త): మండల పరిధిలో అర్ధరాత్రి వరకు అధికారులు వాహనాల తనిఖీ చేశారు. ముల్కనూర్ బస్టాండ్ కొత్తకొండ దేవస్థానం వద్ద వాహనాల తనిఖీ ఎంపిడిఓ ఎల్ భాస్కర్ తో పాటు అధికార బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైసాయి బాబు. రాజా మల్లారెడ్డి పోలీస్ సిబ్బంది మండల ప్రజా పరిషత్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



కల్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త: కల్లూరు మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలను తహశీల్దార్ సాంబశివుడు, ఎంపిడిఓ రవికుమార్‌లు శుక్రవారం పరిశీలించారు. మండల పరిధిలోని బత్తులపల్లి, కిష్టయ్య బంజర, కల్లూరు, హనుమతండా, లక్ష్మాతండా గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్డి, ఫర్నీచర్, ర్యాంప్ తదితర సౌకర్యాలు పరిశీలన, పోలింగ్ కేంద్రాలలో ఉన్న నాయకుల ఫోటోలు, సీఎం బొమ్మలు, ఫ్లెక్సీలు తదితర రాజకీయాలకు సంబంధించిన వాటిని తీసివేసినట్లు వారు తెలిపారు. గ్రామాలలో ఓటర్లకు సంబంధించిన అవగాహన కరపత్రాలు పంపిణీ చేసి విధానంపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ స్టాలిన్, అన్వర్‌లతో పాటు అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే సండ్ర ప్రచారం



తల్లాడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త: స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం తల్లాడ మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. మల్సూరు తండా, అంబేద్కర్ నగర్, లక్ష్మీపురం గ్రామాల్లో పర్యటించగా, కార్యకర్తలు స్వాగతం పలికారు. లక్ష్మీపురంలో సర్పంచ్ సీతారామిరెడ్డి, అంబేద్కర్ నగర్‌లో జొన్నలగడ్డ కిరణ్, రంగం బంజర్‌లో షేక్ ఖాసీంబాబు ఆధ్వర్యంలో సండ్రకు స్వాగతం పలికారు.




# అభయా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం





పెనుబల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త: అభయా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొత్త కారాయిగూడెం గ్రామంలో పెనుబల్లి మండల అభయా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేడా రామారావు సోదరుడైన మేడా కృష్ణయ్య (70) శుక్రవారం మృతిచెందగా వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రదాన ఆవశ్యకతను వివరించి, కృష్ణయ్య రెండు నేత్రాలను, కార్నియాలను సేకరించి ఖమ్మం నేత్రనిధికి పంపించారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ మందా నాగేశ్వరరావు, అధ్యక్షుడు మేడా రామారావు, అభయా లయన్స్ సభ్యులు ఎలమంచిల సాంబశివరావు, వేముల నరసింహారావు, వారి కుమారుడు మేడా మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం భారీ బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త: కల్లూరులో నవంబర్ 1వ తేదీన జరుగు ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభ స్థలాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, గులాబి దళపతి సీఎం కేసీఆర్ నవంబర్ 1న సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరులో జరుగు భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కల్లూరు షుగర్ ఫ్యాక్టరీ సమీపంలోని ప్రగతి నగర్‌లో సభా స్థలిని, హెలిప్యాడ్, ల్యాండింగ్ స్థలాన్ని ఎమ్మెల్యే సండ్ర పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు అరుదైన అవార్డుల పంట

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త : పోచంపల్లి కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 2022 -2023 ఆర్థిక సంవత్సరానికి మరో 2 జాతీయ అవార్డులు గెలుపొందినట్లు బ్యాంకు చైర్మన్ కర్నాటి సుబ్రహ్మణ్యం, సీఈవో సీత శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ నెల 12వ తేదీన గోవాలో జరిగిన జాతీయ కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సమ్మేళనంలో రూ.750కోట్ల డిపాజిట్ల సైజులో పోచంపల్లిబ్యాంకు 2 జాతీయ అవార్డులు గెలుపొందిందని, అవి బెస్ట్ కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, బెస్ట్ ఈ పెయిమెంట్స్ ఇంటివేటివ్ అవార్డులని ప్రకటించారు. ఈ అవార్డులను రిజర్వ్ బ్యాంకు మాజీ ఛీఫ్ జనరల్‌మేనేజర్ రత్నాకర్ దేవ్లే చేతులమీదుగా చైర్మన్ అండ్ పాలక మండలి అందుకున్నట్లు తెలియజేశారు. మొత్తంగా 2022 -2023 ఆర్థిక సంవత్సరానికి గాను బ్యాంకు 5 జాతీయ అవార్డులు గెలుపొందినట్లు ఈ అవార్డులు గెలుపొందుటకు ముఖ్య కారణం ఖాతాదారులు బ్యాంకుపై కనపరిచిన విశ్వాసం, సిబ్బంది నిబద్ధతో పనిచేయడం వలన సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు. ఖాతాదారులకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ నెల 18వ తేదీన ఎల్.బీ.నగర్ పట్టణంలో నవంబర్ మాసంలో హయత్‌నగర్ పట్టణంలో బ్యాంకు నూతన శాఖలు ప్రారంభించనున్నట్లు, వచ్చే సంవత్సరంలో మరిన్ని శాఖలు నెలకొల్పుతామని తెలియజేశారు. ఈ అవార్డులను బ్యాంకు చైర్మన్, సీఈవోలతో పాటు వైస్ చైర్మన్ సూరేపల్లి రమేష్, డైరెక్టర్ సీత దామోదర్, భోగ విజయ్‌కుమార్, చిన్న కృష్ణ, పున్న లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్లస్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కర్ తదితరులు అందుకున్నారు. బ్యాంకు ఈ విధంగా ప్రతి సంవత్సరం అవార్డులను గెలుపొందడం పట్ల బ్యాంకు వివిధ శాఖల ఖాతాదారులు, వాటాదారులు బ్యాంకు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# తహశీల్దార్‌కు ఘన సన్మానం



కల్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా రేషన్ డీలర్ల సంఘం ఉపాధ్యక్షులు, కల్లూరు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు సింగిశాల ప్రసాద్ మండల రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో నూతనంగా కల్లూరు తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పులి సాంబశివుడుకు శుక్రవారం కార్యాలయంలో డీలర్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంపిణీ చేసి, పులి సాంబశివుడుకు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగా పద్మావతి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఉబ్బన ప్రభాకర్‌రావు, జ్యోతి, కాటేపల్లి రజనీకాంత్, కనకదుర్గ, టి. రామారావు, నాగేశ్వరరావు, వేలాద్రి, వెంకన్న డీలర్లు పాల్గొన్నారు.

# మోత్కూరు అభివృద్ధి పట్ల అజ్ఞానంతో కూడిన విమర్శలను మానుకోవాలి

మోత్కూరు, ప్రభాతవార్త : మోత్కూరు అభివృద్ధి పట్ల ఎటువంటి అవగాహన లేకుండా చవకబారు, పసలేని విమర్శలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే నాయకులం అయిపోతామనే అపోహలను వీడాలని కూరెళ్ళ పరమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారు అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ నిధులు గోల్‌మాల్ విషయం అందరికి తెలిసిన విషయమేనని, తెలియనివి ఇంకా ఎన్నో చేసిన కాంగ్రెస్ పార్టీ వాళ్ళు అభివృద్ధి గురించి మాట్లాడు తుంటే జనాలు నవ్వుతున్నారని, మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఎంతటి అభివృద్ధి అయినా రాత్రికి రాత్రే జరుగుతుందని, విమర్శించే ముందు ఆలోచించాలని అన్నారు. మోత్కూరు మెయిన్ రోడ్డు ఇప్పుడున్న పరిస్థి తుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, కాబట్టి తాత్కాలికంగా బీటీ రోడ్డు వేస్తున్నారని, త్వరలో పూర్తి స్థాయిలో సీసీ రోడ్డు వేస్తారని, సీసీ రోడ్డు వేసేటప్పుడు మాస్టర్ ప్లాన్ ప్రకారమే ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థతోనే రోడ్డు వేస్తారని, ఏదో జరుగుతుందని ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని కోరారు. మినీ ట్యాంకు బండ్ విషయంలో కూడా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, ప్రతి సారి ఇసుక విష యంలో బదనాం చేస్తున్నారని, బట్ట కాల్చి మీదేస్తున్నారని, ఇసుక అనేది ప్రభుత్వ పాలసీ ఈ ప్రభుత్వం మాత్రమే కాదు ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వాలు కూడా దాదాపు ఇదే పాలసీని అనుసరించాయని, మా చిన్నతనంలోనే తిరుమల గిరి రూట్‌లో ఇసుక లారీలు నడిచేవన్నారు.

# చెక్‌పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలి

## -జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ ఆదేశం



*నేలకొండపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు దృష్ట్యా రాష్ట్ర, జిల్లా సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలక్టర్ మధుసూదన్ అధికారులను ఆధేశించారు. శుక్రవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయం నందు ఆయన రికార్డులను తనిఖీ చేసారు. ప్రజల ఫిర్యాదులు, పరిష్కారాల గురించి ఆయన తహసీల్దార్ శ్వేతను అడిగి తెలుసుకున్నారు. నూతన ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు విషయమై ఆయన ఆరా తీసారు. అనంతరం, రాష్ట్ర, జిల్లా సరిహద్దు గ్రామాలుగా ఉన్న కట్టుకాచారం, అప్పలనర్సింహపురం గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను ఆయన తనిఖీ చేసారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోకి అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర మాదక ద్రవ్యాలను రావాణా జరగకుండా విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబురాలు







*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని ప్రధానోపాధ్యాయురాలు దరావత్ శారద శుక్రవారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలోని శ్రీరామ విద్యాలయంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయురాల్లు అంతా ఒక చోట చేరి వివిద పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌర్మను కోలిచారు. విద్యార్థులు సైతం సాంప్రదాయ దుస్తులు దరించి బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం బతుకన్మలను ఉపాధ్యాయ బృందం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దర్మపురి నాగరాజు, రమ, కల్పన, సమ్మక్క, శ్రీను, నందిని, పాఠశాల డైరెక్టర్ మరి లక్ష్మీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి



*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 13, ప్రభాత వార్త*
వరంగల్ నగరంలోని కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు ధూపం సంపత్ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ గ్రేటర్ మున్సిపాలిటీ కమిషనర్ షేక్ రిజ్వానా పాషాను మర్యాద పూర్వకంగా కలిసి బతుకమ్మ, దసరా పండుగలకు కావల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్‌కు మెమోరాండం ఇచ్చారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ బతుకమ్మ దసరా ఉత్సవాలకు కావల్సిన తాగునీటి సదుపాయం, లైటింగ్, శానిటేషన్‌కు పూర్తి ఏర్పాట్లు చేయిస్తామని వారికి తెలిపారు. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, దసరా ఉత్సవ సమితి కన్వీనర్ మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, దసరా పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి బాంబుల కుమార్, ఆర్టిఏ మెంబర్ గోరంటల మనోహర్, గుత్తికొండ నవీన్, ఓం ప్రకాశ్ కొలారియా, దుబ్బ శ్రీనివాస్, మార్టిన్ లూథర్, వేముల నాగరాజు, సిద్దోజు శ్రీనివాస్, గణిపాక సుధాకర్, మార్త అంజనేయులు, కోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 13, ప్రభాత వార్త*
ఓరగల్లు ప్రజల ఇలవేల్పు ఆరాధ్య దైవం అయిన శ్రీ భద్రకాళి దేవాలయంలో శర్నవరారతి మహోత్సవాల పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు.ఆలయ ఈఓ శేషు భారతి విలేకర్ల సమావేశం నిర్వహించారు. శ్రీ భద్రకాళి దేవీ శరన్నవరాత్రి మహోతనసవాలు ఈనెల 15 నుంచి 24 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని, అందరి సహకారంతో నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఈఓ శేషు భారతి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి చేతుల మీదుగా శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు.

## ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ తూర్పు నాయి బ్రాహ్మణులు



*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 13, ప్రభాత వార్త*
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని నాయి బ్రాహ్మణులతో పాటు 18 సంఘాల వారికి ఇటీవల మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయిస్తూ సభావేదికగా ప్రకటించిన విషయం విధితమే. తమ అభివృద్ధికి 300 గజాల స్థలం కేటాయించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను వరంగల్‌తూర్పు నియోజకవర్గం నాయి బ్రాహ్మణుల సంఘం అధ్యక్షులు ఎలకంటి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాలను ఆదుకునే నాయకుడు కేసిఆర్ అని తెంగాణ రాకముందు పరిస్థితులు ఎట్లా ఉండే అనేది అందరూ కళ్లతోనే చూశారని కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించి యావత్ ప్రజానీకం సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. కుల, మత బేధాలు లేకుండా సబ్బండ వర్గాలను ఒకటి చేసి అన్ని విధాలుగా అండగా నిలిచామన్నారు. అందరూ ఐక్యమత్యంతోనే మరోమారు తనకు మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటువేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ పెద్దలు, ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 13, ప్రభాత వార్త*
వరంగల్ మహానగరంలోని 22, 42వ డివిజన్‌లోని దేశాయిపేట రోడ్డు కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్, రంగసాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు కల్యాణ్‌రామ్, పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలైన బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో చక్కగా అలంకరించుకుని తీరొకనక పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం వాటి అన్నింటిని ఒకచోట చేర్చి వాటి చుట్టూ చేరి ఆట పాటలతో ఆడిపాడి కోలాటాలు, నృత్యాలతో అలరింపచేశారు. బతుకమ్మ వేడుకలు అందరిని ఆడుకున్నాయి.




## వ్య.కా.సంఘం సంతకాల సేకరణ



*నేలకొండపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
దేశంలో మహిళలు, గిరిజనుల పై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు, హంసను అరికట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. దేశంలో మహిళలు, దళితులు, గిరిజనుల మీద పెరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఫిర్యాదు చేసేందుకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాచేపల్లి గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు తాళ్లపల్లి రమాదేవి, తాళ్ళపల్లిబేబీరాణి పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టమైంది



*నేలకొండపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ఎంతో విశిష్టమైందని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు వెల్లడించారు. తెలంగాణ ఆడపడుచుల ఎంతో ఆనందంగా జరుపుకునే బతుకమ్మ పండుగ గురించి ఆయన విద్యార్ధినులకు వివరించి చెప్పారు. శుక్రవారం నేలకొండపల్లిప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ విభాగం, కల్చరల్ కమిటీ, మహిళా సాధికారత విభాగాల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ ఆటలు, పాటలతో విద్యార్ధినులు సంబరంగా పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.కవిత, కల్చరల్ కమిటీ కన్వీనర్ ఆర్.కోటమ్మ, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ పి.అనిత, అధ్యాపకులు సిహెచ్ శ్రీనివాసరావు, డాక్టర్ బి.నాగేశ్వరరావు, కే.శ్రీనివాస్, డాక్టర్ ఆర్.వెంకట్రాజం, కోటేశ్వరరావు, అప్పారావు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్ధినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన మల్లి బాబు



*కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
కామేపల్లికి చెందిన మొండ్రు పుల్లయ్య కుటుంబాన్ని డిసిసిబి డైరెక్టర్, మేకల మల్లి బాబు యాదవ్ గురువారం పరామర్శించారు. పుల్లయ్య కుమారుడు మోహన్ ఇటీవల మృతి చెందడంతో పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, బండి నరసింహారావు, పాప్యా నాయక్, శ్యామ్, పుచ్చకాయల అప్పారావు పాల్గొన్నారు. అనంతరం మల్లిబాబుయాదవ్ కెప్టెన్‌బంజరకు చెందిన సీనియర్ నాయకులు నాగుల్ మీరా, కిలారు కృష్ణయ్య తరితరుల ఆరోగ్య పరిస్థితిని కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరెం రవి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెలాఖరులోగా కొత్త ఓటర్లుగా నమోదుకు అవకాశం

**- జిల్లా వ్యాప్తంగా 1095 పోలింగ్ కేంద్రాలు**

**- 9,45,094 మంది ఓటర్లు**

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**



**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 13 – ప్రభాతవార్త:**

రాష్ట్రంలో నవంబర్ 30న జరగనున్న శాసనసభ ఎన్నికలు నిర్వహణకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన నేపధ్యంలో ఎన్నికలు నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఐదు నియోజకవర్గాలైన పినపాక, ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో 1095 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అన్నారు. ఐదు నియోజకవర్గాల పరిధిలో 9,45,094 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీరిలో 4,61,315 మంది మహిళా ఓటర్లు, 4,83,741 మంది పురుషులు, 38 మంది ట్రాన్స్ జెండర్లు, 43 మంది ఎన్ఆర్ఐలు, 731 మంది సర్వీస్ ఓటర్లు, 14,930 మంది దివ్యాంగ ఓటర్లు, 18 – 19 సంవత్సరాల వయస్సు ఉన్న యువ ఓటర్లు 22,096 మంది, 80 సంవత్సరాలు పైబడిన 13,082 మంది వయోవృద్ధులు ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ నెల 31వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా ఓటుహక్కు నమోదు చేసుకోకపోతే అలాంటి వారు నమోదుకు అవకాశం ఉందని, తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఆరోగ్యం సహకరించని దివ్యాంగులు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు, ఆరోగ్యం సహకరించక మంచానికే పరిమితమైన వారి కోసం ఫారం 12 డీ ద్వారా ఇంటి నుంచే ఓటుహక్కు వినియోగానికి అంగీకార పత్రాన్ని తీసుకుంటున్నట్లు చెప్పారు. అలా నమోదు చేసుకున్న వారిని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఇంటి నుంచి ఓటుహక్కు వినియోగానికి అవకాశం కలినపంచనున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో కుల, మతాలకు భంగం వాటిల్లే ప్రచార కార్యక్రమాలు నియంత్రణకు అనుమతి లేనందున తప్పుడు, అసత్య ప్రచారాలను నియంత్రించేందుకు ఎంసీఎంసీ కమిటీ పనిచేస్తుందని, ప్రచారాలు, సభలు, సమావేశాలు, ర్యాలీలకు అనుమతి కోసం సువిధ ఆన్‌లైన్ యాప్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారని, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా పార్టీలు చేసే ప్రకటనలపై దృష్టి సారించి తగిన చర్యలకు ఆదేశాలు జారీ చేస్తుందన్నారు. ఓటర్లను మభ్య పెట్టేందుకు డబ్బు, మద్యం పంపిణీని అరికట్టేందుకు 24 గంటల పాటు పనిచేసేలా పటిష్ట పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిస్టిక్ సర్వేలైన్స్, వీడియో సర్వేలైన్స్ బృందాలను ఏర్పాటు చేశామని, ఎవరైనా అభ్యర్థుల తరపున ఇతరులు ఓటర్లను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటింపుపై రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించామన్నారు.



## అభివృద్ధిలో దేశానికే దిక్సూచి తెలంగాణ రాష్ట్రం

**-కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం**

**-ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::**

బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 20 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. వీరికి రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామని అన్నారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ .. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నదని, ఆ పథకాలే బీఆర్ఎస్‌ను మూడవ సారి గెలిపిస్తాయని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళడంలో కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పార్టీ శ్రేణులు నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగరవేసేందుకు కంకణబద్ధులు కావాలన్నారు. పార్టీలో చేరిన వారిలో కైపు నాగిరెడ్డి, యారం శ్రీనివాసరెడ్డి పేరం సుబ్బారెడ్డి, డి.అశోక్, గురు తేజ, గంట రమేష్, నామ రాకేష్, గంట శోభనాచలం, ఇట్ట నాగరాజు, బత్తిని నాగార్జున, గంట కృష్ణ, గంట నవీన్, గంట సంతోష్, రంజిత్, గంట శ్రీకాంత్, నరేంద్ర, హేమంత్, కొప్పుల వాసు, సారంగపాణి, బొంబాయి సాయి, సాగర్, సాయికుమార్, రాజేష్, కాంతయ్య, శ్రీనులతో సహా పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



## సరిహద్దు చెక్‌పోస్ట్ మార్పు

**-సమ్మక్క సారలమ్మ గుడి వద్ద నూతన చెక్ పోస్ట్ ఏర్పాటు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

తెలంగాణ ఆంధ్ర సరిహద్దుకు ఇప్పటివరకు మండల కేంద్రంలోని కొల్లు చెరువు వద్ద ఉన్న చెక్‌పోస్ట్‌ను పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సమ్మక్క సారలమ్మ గుడి వద్దకు మార్చారు. ఇకనుండి ఇక్కడి నుండి చెక్‌పోస్ట్ కొనసాగన ఉందని తెలిపారు. ఆయనతో పాటు స్థానిక ఎస్సై రాజ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీ విజిల్ యాప్‌పై అవగాహన కల్పించాలి

**-ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) ఆదర్శ్ సురభి ఐఏఎస్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

శాసనసభ సాధారణ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) ఆదర్శ్ సురభి ఐఏఎస్ ఎస్.టీ.మెర్రీ హై స్కూల్, యుపీపీ గౌట్ స్కూల్, రమణ గుట్ట సాన్ ప్రాన్సిస్కో స్కూల్, రమణగుట్ట బిఎల్ఓస్, సూపర్వైజర్ ఆఫీసర్ డెత్ అండ్ డిలేషన్స్ అండ్ మోడిఫికేషన్ ఎలా చేస్తున్నారనేది పరిశీలించారు. అదేవిధంగా (ఏఎంఎఫ్) ఎస్యూర్ మినిమం ఫెసిలిటీస్ సరిగ్గా ఉన్నాయా లేవా అనేది పరిశీలించారు. విజిల్ యాప్‌పై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి బూత్ లెవెల్ అధికారి విజిల్ యాప్‌ని కనీసం 100 నుంచి 150 మందికైనా వివరించాలని, అవగాహన కల్పించాలని, సివిల్ యాప్‌ను యువత ఎక్కువగా డౌన్లోడ్ చేసుకునేలా చూడాలని, ప్రతి ఒక్కళ్ళకి ఈ ఆప్‌పై అవగాహన కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎన్ని కొత్త ఓటర్లు నమోదు అయ్యాయి సి విజిల్ యాప్ ద్వారా చేసిన ఫిర్యాదుకు సంబంధించి, ఫిర్యాదుదారు వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. ప్రతి బీఎల్ఓ సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎంతమంది కొత్త ఓటర్లుగా నమోదు అయ్యారేని, ఎంతమంది ఓటర్లు షిఫ్ట్ అయ్యారని, డూప్లికేట్ ఓటర్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళ్యాణలక్ష్మి, శాదిముబారక్ నివేదిక ప్రకారం పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంతమంది కొత్త కొడళ్ళు వచ్చిందని, వారి ఓటు, వారి తల్లి ఊరిలో ఉందా, లేదా కొత్తగా వచ్చిన అత్త ఊరిలో ఉందా అన్న మారిందా చూడాలన్నారు. ఆబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్ ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తును నిర్దేశించుకుని ముందుకు సాగాలి

**-డీఐఈవో సులోచనరాణి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**





విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భవిష్యత్తును నిర్దేశించుకుని ముందుకు సాగాలని జిల్లా ఇంటర్‌మీడియట్ విద్యా శాఖాధికారిణి జే.సులోచనరాణి విద్యార్థులకు తెలిపారు. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఐఈవో సులోచనరాణి పాల్గొని మాట్లాడుతూ .. దుమ్ముగూడెం ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతి సంవత్సరం ఉత్తమ ర్యాంకులు సాధించి జిల్లాకే గర్వకారణంగా నిలిచారని, విద్యార్థులకు కళాశాలలో అన్ని మౌళిక సౌకర్యాలతో పాటు మంచి విద్యాబోధన ఉందని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రోటరీ క్లబ్ ప్రతినిధులు మందపాటి సుధాకర్‌రెడ్డి, బూసిరెడ్డి శంకర్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ .. జూనియర్ కళాశాలకు రోటరీ క్లబ్ తరుపున మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో నృత్యప్రదర్శనలతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు, పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, దుమ్ముగూడెం గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం అసెంబ్లీ సీటు బ్రాహ్మణులకు కేటాయించండి

**-గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్**

**భద్రాచలం ప్రభాతవార్త:**

చట్ట సభలలో బ్రాహ్మణుల ప్రాతినిధ్యం తగ్గిపోతుందని, శాసనసభ్యులుగా అధిక సంఖ్యలో బ్రాహ్మణులు ఉన్న సమయంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగేదని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సారపాక గ్రామ కమిటీ అధ్యక్షులు వెల్ది మోహన్ శర్మ తెలిపారు. గురువారం ఐటీసీ బిపిఎల్ కర్మాగార ప్రాంతమైన సారపాకలో జరిగిన గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘ సమావేశంలో బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వపరంగా అందించాల్సిన పథకాల గురించి, ధూప దీప నైవేద్యం, అర్చకుల జీతాల పెంపు గురించి, ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణులకు అందించాల్సిన పథకాల గురించి చర్చించారు. ఖమ్మం పట్టణంలో జనవరి నెలలో నిర్వహించిన బ్రాహ్మణ పాదయాత్ర సందర్భంగా డిమాండ్ చేసిన విధంగా బ్రాహ్మణులకు, ఆర్యవైశ్యులకు తెలంగాణలో చెరొక 6 ఎమ్మెల్యే సీట్లు, దీంట్లో భాగంగా ఖమ్మం అసెంబ్లీ సీటు బ్రాహ్మణులకు కేటాయించాలని ఈ సమావేశంలో ప్రాధాన పార్టీలకు విజ్ఞప్తి చేశారు. గురువారం జరిగిన ఈ సమావేశంలో వెల్ది మోహన్ శర్మ, దేవులపల్లి సాయి కిరణ్, డి.అప్పారావు, ఊటుకూరు రమణమూర్తి, రామకృష్ణ, పాపుకొల్లు రాధాకృష్ణ, నాగభూషణ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.